నేటి నిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

హైదరాబాద్ శుక్రవారం 16-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 100 పేజీలు:6 వెల: రూ.1/-

భవానీ భక్తులతో కిటకిటలాడుతున్న ఇంద్రకీలాద్రి

అమరావతి డిసెంబర్ 15: విజయవాడలోని ఇంద్రకీలాద్రి ఆలయం భవానీ భక్తులతో కిటకిటలాడుతుంది. ఈనెల 15 నుంచి 19 వరకు భవానీ మాల దీక్షల విరమణకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గురువారం నుంచి ఆలయంలో దీక్షల విరమణ ప్రక్రియ ప్రారంభమైంది. తెల్లవారుజాము నుంచే ఆలయంలో సుప్రభాత సేవ, అమ్మవారికి స్నపనాభిషకం నిర్వహించిన అనంతరం హారతిని సమర్పించారు. దుర్గామల్లేశ్వర స్వామి దర్శనం కోసం రెండు క్యూలైన్లను ఏర్పాటు చేశారు.

దర్శనం పూర్తయిన తరువాత మల్లేశ్వరాలయ మెట్ల మార్గంలో మల్లికార్జున మహామండపం దిగువన ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఇరుముడులు గురుభవానీలకు సమర్పించారు. రూ. 500 టికెట్లు తీసుకున్న భక్తులను అమ్మవారి అంతరాలయ దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఆలయ ఈవో భ్రమరాంబ తెలిపారు. సీతమ్మవారి పాదాల వద్ద ఏర్పాటుచేసిన తాత్కాలిక కేశఖండన శాల వద్ద తలనీలాలు సమర్పించి ఘాట్ల వద్ద స్నానాలు చేసి దీక్షా వస్త్రాలను దేవస్థానం అధికారులు ఏర్పాటుచేసిన ప్రాంతంలో వదిలిపెట్టారు.భవానీ దీక్షల విరమణ సందర్భంగా రైల్వే అధికారులు పలు ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా రైళ్లను నడుతుపుతుంది. ఆలయ పరిసరాల్లో ఎలాంటి తొక్కిసలాట జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

నిజామాబాద్‌లో విషాదం.. అప్పుల బాధతో కుటుంబం ఆత్మహత్యాయత్నం

నిజామాబాద్, డిసెంబర్ 15:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో విషాదం చోటుచేసుకున్నది. మండలంలోని జానకంపేటలో అప్పుల బాధ తట్టుకోలేక ఓ కుటుంబం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గ్రామానికి చెందిన రేఖ, సాయిలు భార్యాభర్తలు. వారికి ఇద్దరు కుమారులు చరణ్, అరుణ్‌లు ఉన్నారు. అయితే బుధవారం రాత్రి అంతాకలిసి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు.

గమనించిన స్థానుకులు వారిని నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో సాయిలు మృతిచెందాడు. భార రేఖ పరిస్థితి విషమంగా ఉందని, చిన్నారులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని డాక్టర్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువతకు మార్గదర్శకుడుగా ఉంటాను

– ఆధ్య గోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం కొనాయిపల్లి గ్రామంలో గ్రామ యువకులతో డాక్టర్ గోలి మోహన్ ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ యువత డాక్టర్ గోలి మోహన్ ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ యువత మాట్లాడుతూ

మా గ్రామంలో చాలా మంది నిరుద్యోగంతో ఆర్థిక ఎదుగుదలతో లేకుండా వెనుకబడి ఉన్నామని మాకు మీలాంటి వారి సహకారం కావాలని కోరారు, గ్రామంలో అనేక సంవత్సరాల నుండి సరైనటువంటి సదుపాయాలు లేవు దానివల్ల యువత చదువుకు దూరమై గల్ఫ్ దేశాలకు వెళుతున్నారని వారి ఆవేదనతో డాక్టర్ గోలి మోహన్ చెప్పారు. .అనంతరం

డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ కోనాయిపల్లె గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేయడానికి నా వంతు సహకారాన్ని అందిస్తానని మాటిచ్చారు ఈ గ్రామంలో యువత సరైన మార్గంలో ముందుకు పోవాలని వారికి చదువు క్రీడారంగంలో రాణించాలని ఉపాధి మరియు ఆర్థిక ఎదుగుదల కోసం ఎప్పుడు ముందుంటానని అన్నివేళలా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని వారికి కావలసిన సహాయాన్ని అందిస్తానని మాటిచ్చారు ప్రజలందరూ ఐక్యతతో ఉండి సరియైన నాయకున్ని ఎన్నుకున్నప్పుడే గ్రామాలు రాష్ట్రాలు దేశాలు బాగుపడతాయని డాక్టర్ గోలి మోహన్ అన్నారు. సమావేశం అనంతరంగ్రామ ప్రజలు గ్రామ యువత గోలి మోహన్ ను ఘనంగా సన్మానించారు

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు శివసేన ఘన నివాళి

హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత ముద్దుబిడ్డ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 72 వ వర్ధంతి పురస్కరించుకుని నాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి శివసేన పార్టీ రాష్ట్ర ప్రధన కార్యదర్శి ఏ సుదర్శన్, యువ సేన రాష్ట్ర అధ్యక్షులు గౌట్ గణేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటం లో వల్లభాయ్ పటేల్ చూపిన దిర సాహసాలు మరువలేనివన్నారు.నైజం రాష్ట్రము భారతో లో విలినాన్నికి విలీనానికి ఆయనే కారణమన్నారు. ఆధునిక భారత "ఐక్యతా మూర్తి""హైదరాబాద్ సంస్థాన విమోచకుడు"అని కొనియాడారు.

కేసీఆర్ నాయకత్వంలోనే ఎస్టీలకు రిజర్వేషన్లు : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, డిసెంబర్ 15:తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే ఎస్టీలకు రిజర్వేషన్లు లభించాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని కొడకండ్ల మండలం పెద్దబాయి తండా గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. సంత్ సేవాలాల్ వల్ల ఎస్టీలకు గుర్తింపు, గౌరవం లభించాయని అన్నారు.

మున్నెన్నడు జరగని విధంగా ఎనిమిదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ఉచిత కరెంట్‌ను గిట్టని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుందని అన్నారు. మీటర్ల వల్ల వ్యవసాయం కుదేలవుతుందని, రైతులు ఆర్థికంగా రోడ్డున పడుతారని పేర్కొన్నారు. అనుక్షణం రైతుల మేలు కోసం ఆలోచించే సీఎం కేసీఆర్ కేంద్ర ప్రతిపాదనను తిరస్కరించారని తెలిపారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని వారికి సకాలంలో ధాన్యం డబ్బులు బ్యాంకుల్లో జమా చేస్తున్నామని అన్నారు. పాలకుర్తిలో ఎకరం స్థలాన్ని కేటాయించి రూ. రెండు కోట్లతో సేవాలాల్ భవనాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి మహమ్మద్ జాకీర్ ఆర్థిక సాయం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ జాకీర్ 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తన కూతురు చేతుల మీదుగా యువతి కుటుంబ సభ్యులకు అందజేశారు... ఈనెల 17వ తారీఖున యువతి వివాహం జరుగుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న జాకీర్ గురువారం యువతి కుటుంబ సభ్యులకు వివాహ ఖర్చులకోసం ఐదు వేల రూపాయల నగదు తో పాటు పెళ్లి పట్టు చీరను యువతి కుటుంబ సభ్యులకు అందజేసి తన మంచి మనసును చాటుకున్నారు.... యువతి తండ్రి సుద్దాల దేవయ్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు.. నిరుపేద యువతి వివాహానికి దాతలు ఆదుకోవాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ సోషల్ మీడియా లో పబ్లిష్ చేయడంతో దాతలు ముందుకు వచ్చి యువతి వివాహానికి విరాళాలు అందజేస్తున్నారు.. 5000 రూపాయలను పట్టుచీరను అందజేసిన జాకీర్ కు యువతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు... రెండు రోజుల్లో జరగబోయే వివాహానికి ఇంకా దాతలు ముందుకు వచ్చి వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ కోరారు....

పీఎం కిసాన్ లబ్ధిదారులందరూ తప్పనిసరి కేవైసీ చేసుకోవాలి

మెదక్, డిసెంబర్ 15: నేటినిజం ప్రతినిధి):పీఎం కిసాన్ లబ్ధిదారులందరూ తప్పనిసరి ఈ కేవైసీ చేసుకోవాలని అదనపు కలెక్టర్ రమేష్ సూచించారు. గురువారం తన చాంబర్ లో వ్యవసాయధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1,36,109 రైతులు పీఎం కిసాన్ లబ్ధిదారులుగా గుర్తించామన్నారు. ఇందులో ఇప్పటివరకు 97,091 మంది రైతులు ఈ కేవైసీ చేయించుకున్నారని , ఇంకా 39, 018 మంది రైతులు ఈ కేవైసీని చేయించుకోవాల్సి ఉందని అన్నారు. 13వ విడత పిఎం కిసాన్ నిధులు తమ బ్యాంకు ఖాతాలలో జమ కావాలంటే తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని రమేష్ రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో కానీ జిల్లా వ్యాప్తంగా ఉన్న మీ సేవ, కామన్ సర్వీస్ సెంటర్, పోస్ట్ ఆఫీస్ లలో గాని సంప్రదించి పీఎం కిసాన్ కు తమ ఆధార్ నెంబర్ ను, ఫోన్ నెంబర్ ను అనుసంధానం చేసుకోవాలని రైతులకు సూచించారు. కాగా జిల్లాలో ఈకేవైసీ ప్రక్రియ 71 శాతం పూర్తయిందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు ఈకేవైసీ ప్రక్రియ విధానంపై అవగాహన కల్పించి వేగవంతంగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి ఆశాకుమారి, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ, వ్యవసాయ అధికారి హర్ష, డి.ఎస్.ఓ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఏ.కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో చందుర్తి ఎస్సైగా 2014 నుండి 2016 వరకు బాధ్యతలు నిర్వర్తించి, మళ్ళీ అదే స్థానానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ హోదాలో రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఎట్టకేలకు విజయవంతమైన రెస్క్యూ ఆపరేషన్

–48 గంటల తర్వాత గుహలోంచి ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డ వ్యక్తి

కామారెడ్డి డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గుహలో చిక్కుకుపోయిన వ్యక్తి48 గంటల నరకయాతన తర్వాత ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డాడు. తెలంగాణలోని కామారెడ్డిలో నిర్వహించిన ఈ రెస్క్యూ ఆపరేషన్ ఎట్టకేలకు విజయవంతమైంది. పోలీసులు అటవీ అగ్నిమాపక శాఖ అధికారులు కలిసి చేసిన ఈ ప్రయత్నం ఫలించింది. బతుకుజీవుడా అంటూ ఆ వ్యక్తి బయటపడ్డాడు. రెండు రోజులుగా బండరాళ్ల మధ్య గుహలో చిక్కుకున్న రాజు రెండు రోజుల తర్వాత సురక్షితంగా బయటపడ్డాడు. దాదాపు 20 గంటల పాటు తీవ్రంగా శ్రమించిన రెస్క్యూ టీం రాజును సేఫ్ గా బయటకు తీసుకొచ్చింది. మృత్యుంజయుడిగా బయటకొచ్చాడు.కామారెడ్డి జిల్లా సింగరాజయల్లి గుహల్లో ఈ రెస్క్యూ ఆపరేషన్జరిగింది. దాదాపు 80 మంది అధికారులు చేసిన ఈ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. రెండు రోజులుగా మంచినీరు ఆహారం లేక నీరసించిపోయిన రాజుకు ఫ్లూయిడ్స్ ను అందించారు.వేటకోసం వెళ్లిన రాజు అనే వ్యక్తి తెలంగాణలోని కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని గుట్టల్లో 48 గంటలకు పైగా చిక్కుకుపోయాడు. రాజు మంగళవారం సాయంత్రం రెడ్డిపేట నుంచి గణపూర్ తండా మీదుగా సింగరాయపల్లి అటవీ ప్రాంతంలో అడవిలో వేటకు వెళ్లాడు.

రాళ్లపై నుంచి వెళ్తుండగా రాజు సెల్ ఫోన్ కింద పడిపోయింది. దానిని తీసేందుకు ప్రయత్నించి ఆ రాళ్ల మధ్య ఉన్న గుహలో ఇరుక్కుపోయాడు. అతడితో వచ్చిన స్నేహితుడు కొందరు గ్రామస్థులకు సమాచారం అందించాడు.బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో రాజు ఒకరోజుకు పైగా లోపలే ఉండిపోయాడు. ఇంతలో అతడిని రక్షించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించినా కుదరలేదు. అనంతరం వారు పోలీసులకు సమాచారం అందించగా వారు సహాయక చర్యలు చేపట్టారు.బుధవారం మధ్యాహ్నం వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మేము అతనికి నీరు ఓఆర్ఎస్ సరఫరా చేసాము.జేసీబీ ఇతర అధికారుల సహాయంతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.. జేసీబీ సాయంతో రాళ్లను తొలగించి రాజును బయటకు తీసే ప్రయత్నం చేశారు. జిలెటిన్ స్టిక్స్ తోవరుసగా బ్లాస్టింగ్స్ చేశారు. ఆ తర్వాత రాజుకు అడ్డుగా ఉన్న బండరాళ్లను తొలగించడంతో రాజు కాళ్లు బయటకు కనిపించాయి. దీంతో రాజును జాగ్రత్తగా బయటకు తీసుకువచ్చారు రెస్క్యూ టీం.

దేశంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహించడానికి స్వదేశ్ దర్శన్ పథకం కింద "ఎకో సర్క్యూట్" 15 థీమ్ సర్క్యూట్‌లలో ఒకటిగా గుర్తించాం: జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:పర్యాటక మంత్రిత్వ శాఖ ఒడిశాతో సహా దేశంలో అభివృద్ధి కోసం పర్యావరణ–పర్యాటక రంగాన్ని సముచిత పర్యాటక ప్రాంతాలలో ఒకటిగా గుర్తించినట్టు చెప్పారు.

పర్యాటక మంత్రిత్వ శాఖ ఒడిషాతో సహా దేశంలో పర్యావరణ పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రోత్సహించడానికి అనేక చర్యలు తీసుకుంది, వీటిలో ఈ క్రిందివి ఉన్నాయి:

భారతదేశాన్ని పర్యావరణ/సుస్థిరమైన బాధ్యతాయుతమైన పర్యాటకానికి ప్రాధాన్యమైన ప్రపంచ గమ్యస్థానంగా ఉంచడానికి, పర్యాటక మంత్రిత్వ శాఖ ఎకో టూరిజం సస్టైనబుల్ టూరిజం కోసం జాతీయ వ్యూహాలను రూపొందించింది.

వ్యూహాత్మక పత్రాల కార్యాచరణ అమలుకు మార్గనిర్దేశం చేసేందుకు, సెక్రటరీ (టూరిజం) అధ్యక్షతన సుస్థిర పర్యాటకం కోసం జాతీయ బోర్డు ఏర్పాటు చేయబడింది. బోర్డ్ 1వ 2వ సమావేశాలు వరుసగా 16 ఆగస్టు 2022 31 అక్టోబర్ 2022 తేదీలలో జరిగాయి, ఈ సమయంలో పర్యావరణ పర్యాటకంతో సహా వ్యూహాత్మక పత్రాల కార్యాచరణ అమలు కోసం కార్యాచరణ ప్రణాళికపై వివరణాత్మక చర్చలు జరిగాయి.

పర్యాటక మంత్రిత్వ శాఖ ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ) రెస్పాన్సిబుల్ టూరిజం సొసైటీ ఆఫ్ ఇండియా (ఆర్టీఎస్ఓఐ)తో 2021 సెప్టెంబర్ 27న 'సుస్థిరత కార్యక్రమాలను' చురుగ్గా ప్రోత్సహించడానికి మద్దతిచ్చే చర్యలను చేపట్టడానికి అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఒకదానికొకటి పర్యాటక రంగం సహకార పద్ధతిలో పని చేస్తుంది.

టూరిజం మంత్రిత్వ శాఖ టూరిజం పరిశ్రమలోని ప్రధాన విభాగాల కోసం సమగ్ర సస్టైనబుల్ టూరిజం క్రైటీరియా (ఎస్టీసీఐ)ని రూపొందించింది. స్వీకరించింది. ఇవన్నీ వసతి యూనిట్లు టూర్ ఆపరేటర్లు, ఒడిషాతో సహా దేశం మొత్తానికి వర్తిస్తాయి.

దేశంలో ఎకో టూరిజం అభివృద్ధికి గల అవకాశాలను గుర్తిస్తూ, స్వదేశ్ దర్శన్ పథకం కింద ఉన్న 15 థీమాటిక్ సర్క్యూట్‌లలో "ఎకో సర్క్యూట్'' ఒకటిగా పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తించింది.

ఈ మేరకు పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

చైనా సరిహద్దు ప్రాంతంలో వాయు విన్యాసాలు.. తవాంగ్ ఘర్షణతో సంబంధం లేదన్న ఐఏఎఫ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: చైనాతో తాజా ఘర్షణల నేపథ్యంలో ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో వాయు విన్యాసాలను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) నిర్వహిస్తున్నది. అయితే తమ సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకే ఈ విన్యాసాలు చేపట్టినట్లు భారత వాయు సేన తెలిపింది. ముందుగా నిర్ణయించిన ప్రణాళిక మేరకు గురువారం, శుక్రవారం తూర్పు ఎయిర్ కమాండ్ ఆధ్వర్యంలో ఈశాన్య ప్రాంతంలో వాయు విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. భారత్, చైనా సరిహద్దు ప్రాంతమైన తవాంగ్‌లో ఈ నెల 9న ఇరు దేశాల సైనికుల మధ్య జరిగిన ఘర్షణకు, ప్రస్తుత వాయు విన్యాసాలకు ఎలాంటి సంబంధం లేదని వివరణ ఇచ్చింది.

కాగా, ఈశాన్య సరిహద్దులో చైనా కవ్వింపులను భారత వాయు సేన ధీటుగా తిప్పికొడుతున్నది. చైనా యుద్ధ విమానాలు ఇటీవల పలుమార్లు వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) సమీపానికి వచ్చాయి. గమనించిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, యుద్ధ విమానాలను రంగంలోకి దించింది. దీంతో చైనా ఫైటర్ జెట్లు తోక ముడిచాయి. ఈ నెల 9న తవాంగ్ ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగింది. కర్రలతో దాడి చేసుకోవడంతో ఇరు దేశాల సైనికులు గాయపడ్డారు. ఈ సందర్భంగా చైనా ఫైటర్ జెట్లు ఎల్ఏసీ సమీపానికి వచ్చాయి. అప్రమత్తమైన భారత యుద్ధ విమానాలు కూడా వెంటనే గాల్లోకి లేచి ఎదురుదాడికి సిద్ధమయ్యాయి.

చరిత్రలో నేటినిజం



(డిసెంబర్ 16 నండూరి సుబ్బారావు జయంతి...) –రాధశ్రీ సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



ఇంట ఓడి రచ్చ గెలవాలనే పాక్ విఫలయత్నాలు

(16 డిసెంబర్ "విజయ్ దివస్" సందర్భంగా)

నేటి బంగ్లాదేశ్ (నాటి ఈస్ట్ పాకిస్థాన్) విముక్తి కోసం 03 డిసెంబర్ 1971న ప్రారంభమైన ఇండో-పాక్ యుద్ధం 13 రోజుల అనంతరం 16 డిసెంబర్ 1971న పాకిస్థాన్ ఓటమిని అంగీకరించడంతో భారత విజయ పతాక రెపరెపల నడుమ ముగిసింది. ఈస్ట్ పాకిస్థాన్ విముక్తి అనంతరం ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కలిగిన బంగ్లాదేశ్ ఒక దేశంగా ఆవిర్భవించింది. 'బంగ్లాదేశ్ ముక్తి బహానీ' సమక్షంలో నాటి పాక్ ఆర్మీ చీఫ్ ఏఏ ఖాన్ నియాజీతో పాటు 93,000 పాకిస్థాన్ ఆర్మీ సిబ్బంది ఢాకాలో భారత సాయుధ బలగాల ముందు లొంగిపోవటం జరిగింది. దీనితో భారత త్రివిధ దళాలు విజయోత్సవాలను జరుపుకొని జయకేతనం ఎగుర వేశారు. ఈ ఓటమితో అప్పటి వరకు పాకిస్థాన్‌లో అంతర్భాగంగా ఉన్న ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్) స్వతంత్ర దేశంగా ఊపిరి పీల్చుకుంది. ఈ ఇండో-పాక్ యుద్ధంలో 8,000 మంది పాక్ సైనికులు మరణించగా, 25,000 మంది గాయపడ్డారు. ఈ భీకర పోరులో 3,000 మంది భారత సైనికులు అమరత్వం పొందగా, 12,000 మంది గాయపడ్డారు. 1971 ఇండో-పాక్ యుద్ధంలో భారత్ పక్షాన రష్యా నిలువగా, పాకిస్థాన్ వైపు పరోక్షంగా అమెరికా నిలిచి ఆయుధ సహకారాన్ని అందించింది. ఈ మహత్తర గెలుపును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 16 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా 'విజయ్ దివస్' నిర్వహించుతుంటూ, అమర వీరుల త్యాగాలను మననం చేసుకుంటూ, పవిత్ర దేశభక్తి భావంతో నివాళులు అర్పించుట ఆనవాయితీగా మారింది.

పాక్ ఆర్మీ అకృత్యాలు:

1971కు పూర్వం వెస్ట్ పాకిస్థాన్ (నేటి పాకిస్థాన్), ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్)లు కలిసి పాకిస్థాన్‌గా కలిసి ఉండేవి. ఈస్ట్ పాకిస్థాన్‌లోని హిందువులు పాక్ ఆర్మీ చేసిన అమానవీయ హత్యలు, మానభంగాల చిత్రహింసలతో నరకాన్ని అనుభవించారు. ఈ విధంగా పాకిస్థాన్ ఆర్మీ చేసిన హింసలకు భీతిల్లిన 10 మిలియన్ల బంగ్లాదేశీ హిందువులు ఇండియాలోకి బంగ్లా శరణార్థులుగా వలస వచ్చారు. హిందూ సమాజంపై పాకిస్థాన్ ఆర్మీ చేసిన ఆకృత్యాలను వ్యతిరేకించిన భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ పక్షాన నిలిచి యుద్ధం చేయడానికి అంగీకరించింది. కవ్వింపు చర్యల్లో భాగంగా పాక్ వైమానిక బలగాలు ఈశాన్య భారతంలో దాడులు చేసే ప్రయత్నాలను భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టగలిగింది. బంగ్లాదేశ్‌లో హిందూవులపై పాక్ ఆర్మీ అరాచకాలను కట్టడి చేయడానికి 'బంగ్లాదేశ్ ముక్తి బహానీ' ఉద్యమంతో కలిసి 3 డిసెంబర్ - 16 డిసెంబర్ 1971 వరకు యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో పాక్ ఓటమిని అంగీకరించడంతో 16 డిసెంబర్‌న స్వతంత్ర బంగ్లాదేశ్ ఏర్పడడం జరిగి పోయింది. భారత త్రివిధ దళాలు సాధించిన ఈ విజయం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది.

ఆపరేషన్ ట్రిడెంట్:

ఫీల్డ్ మార్షల్ మానిక్ షా నేతృత్వంలో భారత సైన్యానికి సిద్ధించిన విజయంతో 16 డిసెంబర్‌న 'విజయ్ దివస్' వేడుకలను ప్రతి ఏట జరుపుకుంటున్నది. ఈ యుద్ధంలో 93,000 మంది పాక్ సైనికులు భారత్‌కు లొంగి పోగా, 1972 సిమ్లా ఒప్పందం ప్రకారం వారిని తిరిగి పాకిస్థాన్‌కు అప్పగించడానికి భారత్ అంగీకరించింది. డిసెంబర్ 4-5, 1971 తేదీల్లో 'ఆపరేషన్ ట్రిడెంట్' పేరుతో మెరుపు దాడి నిర్వహించి, ఒక్క రక్త బొట్టు చిందించకుండా కరాచీ నౌకాశ్రమాన్ని సునాయాసంగా భారత త్రివిధ దళాలు స్వాధీనం చేసుకోవడంలో సఫలమైనాయి. నాటి నుంచి నేటి వరకు పాకిస్థాన్ కుటిల బుద్ధులకు భారత సాయుధ బలగాలు ధీటైన సమాధానాలను ఇస్తూనే, భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడిస్తున్నాయి. ఇప్పటికైన పాక్ వక్ర చూపులు, అక్రమ చొరబాట్లకు చరమగీతం పాడి తమ దేశవాసులకు రెండు పూటలా అన్నం అందించే కనీస ప్రయత్నాలు చేయాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది.

ఇంట ఓడి రచ్చ గెవాలనే పాక్ విఫలయత్నాలు:

నేడు పాకిస్థాన్ ఇంట ఓడి రచ్చ గెలవడంలో దృష్టి కేంద్రీకరిస్తున్నదని, ఇక ముందు ఏ క్షణమైనా భారత్‌తో తడబడితే పాకిస్థాన్ సరిహద్దు రేఖలు చెరిపి వేయబడి అఖండ భారతం ఆవిర్భవించవచ్చని పాకిస్థానీ బలహీన పాలకులు/సైన్యం సత్వరమే గుర్తిస్తే మంచిది. ఆలోచన లేని ఆవేశం అనర్థదాయకమని పలు మార్లు కర్రు కాల్చుకొని వాత పెట్టుకున్న పాకిస్థాన్ గత గాయాలకు లేపనాలను రుద్దుకుంటూ బుద్ధిగా నడుచుకోవడమే తన ముందున్న ఏకైక సన్మార్గం అని అర్థం చేసుకోవాలి. ఎవరు ఓడినా, ఎవరు గెలిచినా యుద్ధాలతో మరణాలు/గాయాలు మాత్రమే మిగులుతాయి. ఓడినా, గెలిచినా ఆస్తి, ప్రాణ నష్టాలు రెండు పక్షాల్లో భారీగా జరుగుతాయి. శాంతియుత ప్రపంచ జీవన విధానమే ఇరువైపుల శ్రేయస్కారమని గుర్తిద్దాం. యుద్ధాలు లేని ప్రపంచాన్ని నిర్మించుకోవాలి. సర్వ మానవాళి సంబరాల శోభలతో సోదరభావాన్ని శ్వాసిస్తూ శాంతియుతంగా జీవిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

మన ఊరు మనబడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..!

-పూర్తయిన పనులను వెంటనే ఎఫ్.టి.ఓ. లో నమోదు చేయాలి .

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ .

సంగారెడ్డి, డిసెంబర్ 15 (నేటి నిజం ప్రతినిధి) మన ఊరు మనబడి క్రింద చేపట్టిన పనులను వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మన ఊరు- మనబడి పనుల పురోగతి పై అదనపు కలెక్టర్ రాజర్షి షా తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా విధానం మెరుగు పరచడంతో పాటు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలను సమకూరుస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా,అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేసి ఆయా పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు.

మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆయా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అన్ని పనులు పూర్తయిన పాఠశాలలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు.

పనులు పూర్తయిన వెంటనే ఇంజనీరింగ్ అధికారులు బిల్లులను ఎఫ్.టి.ఓ. లో నమోదు చేయాలని సూచించారు.

పనుల పురోగతిలో వెనకబడిన పాఠశాలల్లో రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పనుల నాణ్యతలో అధికారుల నిరంతర పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. వేగవంతంగా పనులను పూర్తిచేసేలా ఆయా ఇంజనీరింగ్ ఏజెన్సీ లతో కోఆర్డినేషన్ చేసుకొని చేయించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాధికారి, నాంపల్లి రాజేష్, జెడ్పి సీఈవో ఎల్లయ్య, పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి...!-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, డిసెంబర్15 (నేటి నిజం ప్రతినిధి)జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ , టి ఎస్ ఎం ఐ సి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ శాఖల అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పురపాలికలలో చేపట్టిన సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణలు త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు.

మున్సిపల్ వారీగా పనుల పురోగతిని సమీక్షించారు. ప్రతి 15 రోజులకు స్టేజ్ వైస్ గా పూర్తి చేయనున్న పనులకు సంబంధించి షెడ్యూల్ ఇవ్వాలని సూచించారు.

అదేవిధంగా మహాప్రస్థానం, వైకుంఠధామం పనులు వచ్చే జనవరి 15 లోగా పూర్తి కావాలన్నారు. ఆ మేరకు యాక్షన్ ప్లాన్ ఇవ్వాలని సూచించారు.

ప్రత్యేక అభివృద్ధి నిధులతో (ఎస్ డి ఎఫ్) ఆయా పురపాలికలలో చేపట్టిన పనుల పురోగతిని మున్సిపాలిటీ వారీగా సమీక్షించారు. ఆయా పనులను వేగవంతంగా గ్రౌండింగ్ చేసి పూర్తి చేయాలని సూచించారు. వర్క్ వైజ్ గా కాంట్రాక్టర్ వారీగా పనులు ఎప్పటి వరకు పూర్తవుతాయన్న ఆక్షన్ ప్లాన్ ఇవ్వాలన్నారు.

వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి చేపట్టిన వివిధ నిర్మాణ పనులు, ఏఎన్ఎం భవనాలు, ఎం సి హెచ్, డయాలసిస్ కేంద్రాలకు సంబంధించి ఆయా ఇంజనీరింగ్ శాఖల అధికారుల కోఆర్డినేషన్తో పూర్తి చేయాలన్నారు. పూర్తయిన భవనాలను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని సూచించారు.

మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ ల ప్రారంభానికి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు అవసరమైన మేర మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని ఎస్ ఈ కి సూచించారు.

క్రీడా ప్రాంగణాలు అన్ని హంగులతో విద్యార్థులు, యువతకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

నీటిపారుదల పనులకు సంబంధించిన పురోగతిని సమీక్షిస్తూ ఆయా పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రి దేవి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ సంగారెడ్డి, విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్, టీఎస్ ఎంఐసి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఈ ఈ లు, డీఈ లు, నీటిపారుదల శాఖ ఎస్ ఈ మురళీధర్, మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ రాజ్ రోడ్ల అభివృద్ధికి జిల్లాకు రూ.71.03 కోట్ల నిధులు మంజూరు.....!-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, డిసెంబర్ 15(నేటి నిజం ప్రతినిధి) జిల్లాలోని పంచాయితీరాజ్ రోడ్లకు బీటీ రెన్యువల్ కోసం ప్రభుత్వం రూ. 34.97 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అదేవిధంగా జిల్లాలో అధిక వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలు, కల్వర్టుల మరమ్మతులకు రూ. 36.06 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ఇందులో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గంలోని 13.18కి.మీ రోడ్లకు బీటీ రెన్యువల్ కోసం రూ.6.04 కోట్లు, పటాన్చెరు నియోజకవర్గం నకు 5.78కిమీ పనులకు రూ.2.40 కోట్లు, జహీరాబాద్ నియోజకవర్గం లో 20.33 కీమీ పనులకు 10.40 కోట్లు, ఆందోల్ నియోజకవర్గం లో 10.05 కి మీ.లకు రూ.6.12కోట్లు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి 16.85 కి.మీ. బీటీ రెన్యువల్ కోసం రూ 10 కోట్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

అధిక వర్షాలు ,వరదలతో దెబ్బతిన్న రహదారులు బ్రిడ్జిలు, కల్వర్టుల మరమ్మతులకు సంగారెడ్డి నియోజకవర్గానికి 75.86 కి మీ పనులకు రూ.12.20 కోట్లు, నర్సాపూర్ నియోజకవర్గ హత్నూర మండలంనకు 2.30 కి.మీ.పనులకు గాను రూ.50 లక్షలు, పటాన్చెరు నియోజకవర్గం కు 17.41 కి.మీ. పనులకు రూ.7.01 కోట్లు, జహీరాబాద్ నియోజకవర్గం నకు 3.19 కి.మీ. పనులకు రూ.1.85 కోట్లు, నారాయణఖేడ్ నియోజకవర్గం లో 45.82 కి.మీ. పనులకు రూ.14.50 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం ఇట్టి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

జిల్లాలో రోడ్ల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి, జిల్లా మంత్రి హరీష్ రావు లకు జిల్లా ప్రజల తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

కౌలు రైతులకు గుర్తింపు రాకుండా చేసింది జగన్ ప్రభుత్వమే: నాదెండ్ల

విజయవాడ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్): రైతుల కష్టాలు, కన్నీళ్లు జగన్‌కు పట్టవని జనసేన అధినేత నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. కౌలు రైతులకు గుర్తింపు రాకుండా చేసింది జగన్ ప్రభుత్వమన్నారు. సత్తెనపల్లిలో జనసేన సభకు జగన్‌ను ఆహ్వానిస్తున్నామన్నారు. రైతుల మరణాలు నిజమా కాదా సభలో నిర్ధారించుకోవచ్చన్నారు. ఈనెల 18వ తేదీ 12 గంటలకు పవన్ కల్యాణ్ సభకు వస్తారని ఆయన తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీలో సివిల్స్ కోచింగ్ అకాడమీ ప్రారంభం

హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉస్మానియా యూనివర్సిటీలో సివిల్స్ కోచింగ్ అకాడమీ ప్రారంభమైంది. ఓయూ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఈ అకాడమీని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐఏఎస్‌లు వాకాటి కరుణ, నవీన్ మిట్టల్, బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, ఓయూ వీసీ రవీందర్, టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణితో పాటు పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థులు హాజరయ్యారు. ఉస్మానియా వర్సిటీలో చదువుతున్న గ్రామీణ విద్యార్థులు సివిల్ సర్వీసు లాంటి అత్యున్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలన్నదే ఈ అకాడమీ ఏర్పాటుకు ముఖ్య ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ఈ అకాడమీలో ఒకేసారి వెయ్యిమంది అభ్యర్థులకు కోచింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ఈ అకాడమీ విద్యార్థుల ప్రయోజనాలకు బాగా ఉపయోగపడుతుందని వీసీ రవీందర్ యాదవ్ తెలిపారు.

భారత్, చైనా మధ్య మరింత పుంజుకున్న వాణిజ్యం

న్యూఢిల్లీ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: చైనాపై ఆధారపడటాన్ని, ఆ దేశంతో వ్యాపారాన్ని తగ్గించేందుకు తెగ ప్రయత్నిస్తున్నామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గొప్పలు పోయింది. అయితే వాస్తవానికి భారత్, చైనా మధ్య వాణిజ్యం మరింత పుంజుకుంది. ఈ ఏడాది మార్చి 2022 వరకు 12 నెలల్లో భారత్, చైనా మధ్య వాణిజ్యం 34 శాతం మేర పెరిగింది. మొత్తం వ్యాపారం 115.83 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ ఏడాది మార్చి నుంచి అక్టోబర్ వరకు ఇరు దేశాల మధ్య 69.04 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది.

అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో చైనాతో భారత్ వాణిజ్య లోటు 51.50 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఇది 73.31 బిలియన్ల డాలర్లుగా ఉంది.కాగా, భారత్, చైనా మధ్య ఘర్షణల నేపథ్యంలో ఆ దేశం అత్యంత చౌకగా దిగుమతి చేసే వస్తువులపై కేంద్ర ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించేందుకే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు ప్రధాని మోదీ సర్కార్ గొప్పలు పోయింది. అయితే వాస్తవానికి పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. చైనా దిగుమతులపై కేంద్రం ఎన్నో ఆంక్షలు విధించినప్పటికీ ఆ దేశం వీటిని అధిగమించింది. 12 నెలల్లో భారత్, చైనా మధ్య వాణిజ్యం 34 శాతం మేర పెరిగింది. మొత్తం వ్యాపారం 115.83 బిలియన్ డాలర్లకు చేరుకుంది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గత వారం పార్లమెంట్‌కు విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

దళిత బంధు లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..

దళిత బంధు లబ్ధిదారుల యూనిట్ విజయవంతానికి అవసరమైన చేయూత నివ్వాలి.

--జిల్లా కలెక్టర్ శరత్.

సంగారెడ్డి, డిసెంబర్ 15(నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో దళిత బంధు లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అవసరమైన చేయూత నివ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు సూచించారు.

బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్ రాజర్షి తో కలిసి దళిత బంధు లబ్ధిదారుల యూనిట్ల అభివృద్ధిపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నియోజకవర్గం వారీగా యూనిట్ వారీగా ఆయా లబ్ధిదారుల ఆర్థిక అభివృద్ధి,ఇంకా ఏదైనా సపోర్ట్ అవసరం ఉందా,లబ్ధిదారులు తమ యూనిట్ సద్వినియోగం చేసుకుంటున్నారా లేదా, ఎంత ఆదాయం వస్తుంది,తదితర విషయాలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు.

లబ్ధిదారులు దళిత బంధు పొందక ముందు ఉన్న స్థితి గతులు, పొందిన తర్వాత స్థితిగతులను ఆయా నియోజక వర్గ ప్రత్యేకాధికారులు పర్యవేక్షించి, వారికి కావాల్సిన సపోర్ట్ ఏంటి అన్నది పరిశీలించి, ఆ మేరకు చేయూతను అందించాలని ఆదేశించారు. లబ్ధిదారులతో నేరుగా మాటాడాలని, వారు అభివృద్ధి చెందేలా దృష్టి సారించాలన్నారు. లబ్ధిదారుడు దళిత బంధులో ఎంచుకున్న యూనిట్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఉన్నతంగా ఎదిగేందుకు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు రావు, దళిత బంధు నియోజక వర్గం ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

అమూల్ సంస్థ కోసం చిత్తూరు, ఒంగోలు డెయిరీల నిర్వీర్యం

-టీడీపీ ఎమ్మెల్సీ దొరబాబు ఆగ్రహం

అమరావతి డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అమూల్ సంస్థ కోసం చిత్తూరు, ఒంగోలు డెయిరీలను నిర్వీర్యం చేయడం దుర్మార్గమని టీడీపీ ఎమ్మెల్సీ దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర కోఆపరేటివ్ డెయిరీలను అమూల్ పరంచేయడంలోని ఆంతర్యం ఏమిటో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. తనపై ఉన్న అవినీతి కేసుల్ని మాఫీచేసుకోవడానికే ముఖ్యమంత్రి పాడిపరిశ్రమను అమూల్ పరంచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కో ఆపరేటివ్ డెయిరీలను, వాటి పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీలను ఆదుకుంటానని చెప్పిన జగన్, ఇప్పుడు అమూల్ భజనచేయడం సిగ్గుచేటని విమర్శించారు. విజయడెయిరీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండాల్సిన ముఖ్యమంత్రి, అమూల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారారన్నారు. ఇతర డెయిరీలకంటే లీటర్‌కు రూ.2, రూ.3లు తక్కువ ఇస్తున్న అమూల్ పాడిరైతులను ఉద్ధరిస్తుందా? అని ప్రశ్నించారు. 99 ఏళ్ల పాటు అమూల్‌కు లీజుకు భూములు ఇవ్వడం అన్యాయమని దొరబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ఆస్తులను విభజించకుండా తెలంగాణ కాలయాపన చేస్తోంది

-తెలంగాణ ప్రభుత్వం పై సుప్రీంకోర్టుకెక్కిన ఏపీ ప్రభుత్వం

న్యూ ఢిల్లీ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ ప్రభుత్వం పై ఏపీ ప్రభుత్వం కోర్టుకెక్కింది. తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజనపై సుప్రీంకోర్టు ను ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. రూ.1,42,601 కోట్ల విలువైన ఆస్తులను విభజించకుండా తెలంగాణ కాలయాపన చేస్తోందని ప్రభుత్వం పిటిషన్‌లో పేర్కొంది. విభజన జరగాల్సిన ఆస్తులు 91శాతం హైదరాబాద్ లోనే ఉన్నాయని ఏపీ వాదిస్తోంది. విభజన జరిగి ఎనిమిదేళ్లు గడిచినా ఆస్తుల విభజనకు తెలంగాణ సర్కార్ సహకరించడం లేదని, న్యాయమైన, సమానమైన ఆస్తుల విభజన త్వరగా జరిగేలా ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం కోరింది. రాజ్యాంగం లోని ఆర్టికల్ 14, 21 ప్రకారం ఏపీ ప్రజల హక్కులకు తెలంగాణ భంగం కలిగించిదని, ఆస్తుల విభజనకు ఏపీ ఎంత ప్రయత్నించినా తెలంగాణ మొండివైఖరి అవలంభిస్తుందని పిటిషన్‌లో ఏపీ ప్రభుత్వం ప్రస్తావించింది.

ఏపి భవన్ లో ఆగిపోయిన లిఫ్ట్.. తెలంగాణా బిసి నేతల అసహనం

న్యూ డిల్లీ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); దేశ రాజదాని న్యూ డిల్లి లోని ఏపి భవన్ లో లిఫ్ట్ ఆగిపోయింది. దీనితో తెలంగాణాకు చెందిన పలు బిసి సంఘాల నేతలు అరగంటకు పైగా అందులో చిక్కుకపోయారు. ఎవరికీ ఫోన్ చేయాలి అన్న మీమాంసంలో వారు కొట్టు మిట్టాడారు. దీనితో వారు అరగంటకు పైగా అందులోనే గడుపవలసి వచ్చింది.దీనితో వారు తీవ్ర ఆవేదనకు గురై కేంద్ర ప్రభుత్వం పై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసారు. ఎంపి లు మంత్రులు తిరుగాడే లిఫ్ట్ లు మొరాయిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు.లిఫ్ట్ లో తాము చిక్కుకొని ఎంత మొత్తుకున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. ఎప్పటివో పాత లిఫ్ట్ లు వినియోగిస్తున్నారని,బర్జేట్ ను ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే కొత్త లిఫ్టను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేసారు.అరగంట తర్వాత లిఫ్ట్ ఓపెన్ కావడం తో బయటిక వచ్చి ఉపిరి పీల్చుకున్నారు.

రాయలసీమ కథా కార్యశాల

రెండు రోజుల శిక్షణా తరగతులు
(కవిసమ్మేళనం సాహిత్య వేదిక సహకారంతో)

ప్రారంభోత్సవ కార్యక్రమం
డిసెంబరు 17, 2022 శనివారం ఉ॥ 10 గం॥లకు
వేదిక
ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్, విశ్వేశ్వరయ్య భవన్, కడప

అధ్యక్షత
షేక్ హుస్సేన్ సత్యాగ్ని
సుప్రసిద్ధ కథా రచయిత

ముఖ్య అతిథి
ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి
సుప్రసిద్ధ కథా రచయిత

ప్రత్యేక అతిథులు
బండి నారాయణ స్వామి
ప్రసిద్ధ కథ, నవలా రచయిత
శాంతి నారాయణ
ప్రసిద్ధ కథ, నవలా రచయిత
వై. ప్రభాకర్ రెడ్డి
ప్రముఖ చరిత్ర ఉపన్యాసకులు

ఆప్త వాక్యం
పాలగిరి విశ్వప్రసాద్ రెడ్డి, ప్రముఖ కథారచయిత
పలమనేరు బాలాజీ, ప్రముఖ కవి, కథకుడు
హరికిషన్, ప్రముఖ కథారచయిత
డా. మూల మల్లి కార్జున రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, వైవియు

ఆహ్వానం
షేక్ షబ్బీర్ హుస్సేన్, కథారచయిత

గమనిక:
కార్యశాలకు కేవలం రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారికి మాత్రమే అనుమతి. దయచేసి సహకరించగలరు

నిర్వహణ:
కొత్తపల్లి సురేశ్, వేంపల్లె షరీఫ్

కేంద్రీయ విద్యాలయాలలో ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

–జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన బి.సి విద్యార్థి సంఘం నాయకులు

న్యూ డిల్లీ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కేంద్రీయ విద్యాలయాలలో ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, కేంద్ర స్థాయిలో బీసీలకు స్కాలర్షిప్ స్కీము మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టాలని నేడు బి.సి విద్యార్థి సంఘం అధ్వర్యంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ హంస రాజ్ గంగారాం ను కలిసి విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం లేదన్నారు. ఇవ్వవలిసిన, రావలిసిన వాటా కోసం అవకాశాలు ఇవ్వడం లేదన్నారు. పైగా కొనసాగుతున్న రిజర్వేషన్లకు గండి కొట్టే కుట్రలు చేస్తున్నారన్నారు.కావున తమరు వెంటనే స్పదించి ఓబీసీ ల రిజ్వేషన్ల అమలులో ఎలాంటి అన్యాయనీ జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన వారిలో బి.సి విద్యార్థి రాష్ట్ర కార్యదర్శి మాడి శెట్టి సురేందర్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ దొనాదుల భాస్కర్ ప్రజాపతి, అడ్వకేట్ మహేష్ చారి పాల్గొన్నారు

మావోయిస్టులు చొరబడకుండా చర్యలు : మహేందర్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 14:పక్క రాష్ట్రాల నుంచి మావోయిస్టులు చొరబడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం (నూగురు) మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతమైన అలుబాక బేస్ క్యాంపును ఆయన సందర్శించారు. అక్కడ పోలీస్ అధికారులతో శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ తోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. నేర నివారణ లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు.

శాంతి భద్రతలు మెరుగ్గా ఉంటే రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయని దీని ద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. దీని ద్వారా రాష్ట్ర సంపద పెరిగి ప్రజల జీవన స్థితి గతులు పెరుగుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీస్శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, కావలసిన వనరులు సమీకరిస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల మెరుగునకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యంగా మావోయిస్టుల కార్యకలాపాలు మళ్లీ మొదలవకుండా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి వెల్లడించారు.

ఇస్రో ఆధ్వర్యంలో శుక్ర గ్రహ యాత్ర సాధ్యాసాధ్యాల అధ్యయనం: కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:శుక్రగ్రహ యాత్ర సాధ్యాసాధ్యాలతోబాటు వైమానికశాస్త్ర అధ్యయనాలకు ఇస్రో చొరవ తీసుకుంటున్నట్టు సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రధాని కార్యాలయం, సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, పెన్షన్లు, అణు విద్యుత్, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి (స్వతంత్ర ప్రతిపత్తి) డాక్టర్ జితేంద్ర చెప్పారు.

వాతావరణానికి ఆవల భూమికి, ఇతర సౌరమండల భాగాలకు మధ్య ఉన్న ప్రాంతాల శాస్త్రీయ అధ్యయనానికి 60 ఏళ్ల కిందట పెట్టిన పేరు వైమానిక శాస్త్రం. ఇందులో రసాయన, గతి శాస్త్రాలతోబాటు తటస్థ, శక్తి పొందిన రేణువుల శక్తిని అధ్యయనం చేస్తారు.

లోక్ సభకు ఈరోజు ఇచ్చిన ఒక లిఖిత పూర్వక సమాధానంలో డాక్టర్ జితేంద్రసింగ్ ఈ విషయాలు వెల్లడించారు. ఈ రెండు మిషన్స్ ను కాన్సెప్ట్ గా రూపొందించి శాస్త్రీయ పరిధిని నిర్ణయించేందుకు జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తలతీ చర్చిస్తామని తెలియజేశారు.

పిఏసిఎస్ ప్రయోజనాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:పిఏసిఎస్ (ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీ)లు పంచాయతీ/గ్రామ స్థాయిలో దేశంలో స్వల్పకాలిక సహకార క్రెడిట్ నిర్మాణంలో కీలక పాత్రను కలిగి ఉన్నాయి. రైతులకు స్వల్పకాలిక మరియు మధ్యకాలిక రుణాలు మరియు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు మొదలైన ఇతర ఇన్పుట్ సౌకర్యాలను అందించడం ద్వారా దేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో ఇవి కీలకమైన లింక్గా పనిచేస్తాయి. దేశంలో దాదాపు 95,000 పిఏసిలు ఉన్నాయి, సభ్యుల సంఖ్య సుమారు 13 కోట్లు. వీటిని నాబార్డ్ 351 జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకులు (డిసిసిబిలు) మరియు 34 స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకులు (ఎస్టిసిబిఎస్) ద్వారా రీఫైనాన్స్ చేశారు.ఎస్టిసిబిఎస్ మరియు డిసిసిబిలు కలిసి ఏటా దాదాపు రూ.5 లక్షల కోట్ల గ్రామీణ క్రెడిట్ను అందిస్తాయి. వీటిలో రూ.3 1.3 లక్షల కోట్లు నాబార్డ్ చేత రీఫైనాన్స్ చేయబడతాయి.

పారదర్శకతను మెరుగుపరచడం, సామర్థ్యాన్ని పెంపొందించడం, రుణాల సత్వర పంపిణీని నిర్ధారించడం, డిసిసిబిలు మరియు ఎస్టిసిబీలతో అవాంతరాలు లేని అకౌంటింగ్ను కలిగి ఉండటం మరియు చెల్లింపులలో అసమతుల్యతను తగ్గించడం కోసం మూడు సంవత్సరాలలో 63,000 ఫంక్షనల్ పిఏసిఎస్ల కంప్యూటరైజేషన్ కోసం మొత్తం రూ.2,516 కోట్ల ఆర్థిక వ్యయంతో ప్రాజెక్ట్ చేయబడింది. జూన్ 29, 2022 నాటి నిర్ణయానికి అనుగుణంగా ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ ఆమోదించింది. ఈ ప్రాజెక్ట్ అన్ని ఫంక్షనల్ పిఏసిఎస్లను నాబార్డ్తో ఎస్టిసిబీలు మరియు డిసిసిబిల ద్వారా లింక్ చేయడానికి ఈఆర్పి (ఎంటర్ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) ఆధారిత సాధారణ సాఫ్ట్వేర్లోకి తీసుకువస్తుంది. కామన్ అకౌంటింగ్ సిస్టమ్ (సిఏఎస్) మరియు మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్) అమలు పిఏసిఎస్ వారి కార్యకలాపాలను ఆన్లైన్లో నిర్వహించడానికి, డిసిసిబిలు మరియు ఎస్టిసిబీల ద్వారా నాబార్డ్ నుండి రీఫైనాన్స్/రుణాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం పిఏసిఎస్ చేపట్టే ఆర్థిక కార్యకలాపాలు వాటి సంబంధిత బైలాల ద్వారా పరిమితం చేయబడ్డాయి. ఇవి చాలా సందర్భాల్లో పాతవిగా మారాయి మరియు సవరించాల్సిన అవసరం ఉంది. దీంతో పిఏసిఎస్ని బలోపేతం చేయడానికి మరియు పంచాయితీ స్థాయిలో వాటిని శక్తివంతమైన ఆర్థిక సంస్థలుగా మార్చడానికి వారి వ్యాపార కార్యకలాపాలను వైవిధ్యపరచడానికి పిఏసిఎస్ సమూనా ఉ పనిబంధనలను అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, మంత్రిత్వ శాఖలు/భారత ప్రభుత్వానికి సంబంధించిన విభాగాలు, నాబార్డ్, నాఫ్స్కాబ్, రాష్ట్ర సహకార బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకులు మొదలైన వాటితో సంప్రదించిన తర్వాత మంత్రిత్వ శాఖ రూపొందించింది. పిఏసిఎస్కు చెందిన ఈ మోడల్ ఉపనిబంధనలు పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పూల పెంపకం, గోడౌన్ల ఏర్పాటు, ఆహార ధాన్యాల సేకరణ, ఎరువులు, విత్తనాలు, ఎల్పిజీ, సిఎన్జీపెట్రోల్/డీజిల్ డిస్ట్రిబ్యూటర్షిప్, స్వల్పకాలిక ద దీర్ఘకాలిక క్రెడిట్, అనుకూల నియామక కేంద్రాలు, సాధారణ సేవా కేంద్రాలు, సరసమైన ధరల దుకాణాలు (ఎఫ్పిఎస్), కమ్యూనిటీ నీటిపారుదల, వ్యాపార కరస్పాండెంట్ కార్యకలాపాలు, సాధారణ సేవా కేంద్రం మొదలైన 25 కంటే ఎక్కువ వ్యాపార కార్యకలాపాలను చేపట్టేందుకు వీలు కల్పిస్తాయి.

స్వలింగ సంపర్కుల వివాహాలకు రక్షణ కల్పించే బిల్లుకు చట్టరూపం

న్యూయార్క్ డిసెంబర్ 15 : అమెరికాలో స్వలింగ సంపర్కుల వివాహాలకు రక్షణ కల్పించే బిల్లు (సేమ్ సెక్స్ మ్యారేజ్ ప్రొటెక్షన్ బిల్) చట్టరూపం దాల్చింది. ఇప్పటికే అమెరికా సెనేట్లో, ప్రతినిధుల సభలో ఆమోదం పొందిన ఆ బిల్లుపై మంగళవారం అధ్యక్షుడు జో బైడెన్ సంతకం చేశారు. దాంతో బిల్లు చట్టంగా మారింది. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు బైడెన్.. 'ఇది చాలా సంతోషకరమైన రోజు. ఇవాళ అమెరికా సమానత్వం దిశగా మరో అడుగు వేసింది. స్వేచ్ఛ, న్యాయం కొందరికే సొంతం కాదు, అందరికీ అనే దిశగా మరో నిర్ణయం తీసుకుంది. ఏ విధంగానంటే, ఇవాళ నేను సేమ్ సెక్స్ మ్యారేజ్ ప్రొటెక్షన్ బిల్లుపై సంతకం చేశాను' అని ట్వీట్ చేశారు.'మీలో చాలా మంది సౌత్ లాన్లో నిలబడి ఉన్నారు. నేను ఇప్పుడు సంతకం చేసిన చట్టం కోసం జరిగిన పోరాటంలో మీలో ఎందరో మీ బంధాలను వదులుకున్నారు. మీ ఉద్యోగాలను విడిచిపెట్టారు. మీ జీవితాలను ఫణంగాపెట్టారు' అని బిల్లుపై సంతకం సందర్భంగా అధ్యక్షుడు బైడెన్ వ్యాఖ్యానించినట్లు ది హిల్ వార్తాపత్రిక తన కథనంలో పేర్కొన్నది.ముందుగా స్వలింగ సంపర్కుల వివాహాలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంటుందన్న ఆందోళనతో.. అమెరికన్ సెనేట్ ఈ సేమ్ సెక్స్ మ్యారేజ్ ప్రొటెక్షన్ బిల్లుకు ఆమోదం తెలిపింది. అధికార డెమోక్రాట్ పార్టీతోపాటు కొందరు రిపబ్లికన్ సెనేటర్లు కూడా ఈ బిల్లుకు మద్దతు తెలిపారు. దాంతో బిల్లుకు సెనేట్లో సులువుగా గ్రీన్ సిగ్నల్ లభించింది.

స్వలింగ సంపర్కుల వివాహ రక్షణ బిల్లు సెనేట్లో ఆమోదం పొందినప్పుడు కూడా అమెరికా అధ్యక్షుడు బైడెన్ సంతోషం వ్యక్తంచేశారు. ఈ సేమ్ సెక్స్ మ్యారేజ్ చట్టాన్ని అందరూ గౌరవించాలని, ప్రేమ ఎవరిదైనా ప్రేమే అనే ప్రాథమిక నిజాన్ని చాటిచెప్పేందుకు అమెరికా సమీపంలో ఉందని, ఇష్టపడే వారిని వివాహం చేసుకునే హక్కు అమెరికన్లకు ఉండాలని ఆ సందర్భంగా బైడెన్ వ్యాఖ్యానించారు.

వలసకూలిలపై దృష్టి ..తెలంగాణా కొలిల నోట్లో మట్టి

–బీయారెస్ తో తెలంగాణ వాదం కనుమరుగు కానుందా?

హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);టీయారెస్ కాస్తా



బీయారెస్ అయింది. కేసీయార్ రాజకీయ క్షేత్రం హైదరాబాద్ నుంచి హస్తినకు మారింది. టీయారెస్ అంటే ఒక ఉప ప్రాంతీయ పార్టీ. అది తెలంగాణా వునాదుల మీద ఏర్పడింది. తెలంగాణా ఉద్యమం. దాని నామస్మరణ చేస్తూ కేసీయార్ టీయారెస్ ని రాజకీయ పార్టీగా మార్చేశారు. తెలంగాణా ఊపిరిగా ఆయన ఇన్నేళ్ల రాజకీయం సాగింది. ఎవరైనా ఇతర పార్టీలు పోటీకి వస్తే వారి మూలాలను వెలికి తీసి జై తెలంగాణా అనిపించేవరకూ టీయారెస్ నేతలు ఊరుకునేవారు కాదు.అలా టీయారెస్ కి ప్రాణంగా తెలంగాణా ఉండేది. అలా కేసీయార్ కి అవసరం అయినప్పుడల్లా తెలంగాణా సెగని రగిలిచించడానికి చాలా మంది ఉండేవారు. దాంతో ఎలాంటి రాజకీయాన్ని అయినా సరే కేసీయార్ తెలంగాణాను తెచ్చి మరీ ఢీ కొట్టేవారు. పై చేయి సాధించేవారు. ఇలా కేసీయార్ తెలంగాణా ఆయుధాన్ని వోసే కూలీలు చాలా మంది కనిపించేవారు.

అలా వారిని ఇష్టం వచ్చినట్లుగా వాడేసుకుని కేసీయార్ రచ్చ రచ్చ చేసేవారు.కానీ ఇపుడు బీయారెస్ ఏర్పడింది. తెలంగాణా నినాదంతో ఇపుడు పని లేదు. పైగా భారతదేశం అంతా తిరగాలి. జాతీయ పార్టీగా నిలవాలి అంటే జాతీయ వాదంతో ముందుకు రావాలి. అందువల్ల సంకుచితమైన తెలంగాణా వాదాన్ని పట్టుకుని కూర్చుంటే వర్కౌట్ కాదు నరికదా అది బూమరాంగ్ అవుతుంది. జాతీయ పార్టీ నేత ఉప ప్రాంతీయ వాదం అంటూ ప్రత్యర్థులు దుమ్మెత్తి పోస్తారు. దాంతో తాను ఎగదోసిన తెలంగాణా వాదానికి కేసీయార్ స్వస్తివాచకం పలకబోతున్నారు అని అంటున్నారు.మరి బీయారెస్ కి కూడా మనుషులు కావాలి కదా. బీయారెస్ ని ప్రమోట్ చేయాలి కదా. అలా కనుక చూసుకుంటే ఇపుడు ఇతర రాష్ట్రాల వారితోనే కేసీయార్ కి పని ఎక్కువ పడుతోంది. హైదరాబాద్ తో దాదాపుగా కోటి దాకా జనాభా ఉంది. ఇందులో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఉపాధి వ్యాపారం విద్య వంటి వాటి కోసం వచ్చిన వారు అత్యధిక సంఖ్యలో ఉంటారు. వారిని చేరదీయడానికి కేసీయార్ సరికొత్త ప్లాన్ వేస్తున్నారు అని అంటున్నారు. వారే బీయారెస్ కి బ్రాండ్ అంబాసిడర్లుగా కేసీయార్ భావిస్తున్నారు అంటున్నారు. ఇతర రాష్ట్రాల వారికి ఇపుడు కేసీయార్ పెద్ద పీట వేయబోతున్నారని వారిని అన్ని విధాలుగా మంచిగా చూసుకుంటూ వారి చేతనే కేసీయార్ సాబ్ గొప్పవారు అనిపిస్తూ వారిని ముందుంచుకుని ఆయా రాష్ట్రాలలో బీయారెస్ జెండా పాతాలని కేసీయార్ చాణక్య రాజనీతిని ఉపయోగిస్తారు అని అంటున్నారు. అంటే హైదరాబాద్ లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సెటిలర్స్ తోనే కేసీయార్ కి పెద్ద పని పడింది అని అంటున్నారు.సో ఆ విధంగా సెటిలర్లకు మంచి డిమాండ్ ఏర్పడగా అదే టైం లో తెలంగాణా వాదం అంటూ అగ్గి రగిల్చే వారంతా ఇక తెర వెనకకు వెళ్లక తప్పదని అంటున్నారు. వారు పక్కన ఉంటే తప్పు కూడా. అందుకే తెలివిగా చాలా కన్వీనియెంట్ గా తప్పించేసి ఇపుడు ఇతర రాష్ట్రాల సెటిలర్లకు పెద్ద పీట వేయడానికి కేసీయార్ చూస్తున్నారు అని అంటున్నారు. ఇలా కేసీయార్ టీం లోకి వచ్చే వారిలో సినిమా యాక్టర్లు ఉంటారు అలాగే వివిధ రంగాల ప్రముఖులు ఉంటారు పెద్దలు మేధావులు ఉంటారు అని అంటున్నారు. వీరంతా బీయారెస్ టీం అన్న మాట.ఈ టీం తోనే రేపటి తన జాతీయ రాజకీయాన్ని కేసీయార్ నడిపించబోతున్నారు. మరి నా తెలంగాణా బంగారు తెలంగాణా కోటి మాగాణి సీమ అని గొంతెత్తి అరచిన వారి సంగతేంటి అంటే వారు పూర్తిగా తెర మరుగే అని అంటున్నారు. రాజకీయం అంటే ఇదే. కేసీయార్ టీయారెస్ ని పేరు మారుస్తారు అని ఎవరైనా అనుకున్నారా ఆయన ఆ పనిచేశారు కాబట్టి తెలంగాణా అంటూ గొంతు చించుకున్న వారు కూడా ఇపుడు అవసరం లేదంతే.

హైదరాబాద్లో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ రియల్ ఎస్టేట్ వ్యాపారం

హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రముఖ వ్యాపారవేత్త ఇప్పుడు ట్రంప్ చూపు ఇక అమెరికాలోనే కాదు.. తనకు ఎంతో మిత్రదేశమైన 'భారత్'పై పడింది. డొనాల్డ్ ట్రంప్ నకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ 'ది ట్రంప్ ఆర్గనైజేషన్' వచ్చే ఏడాది హై-ఎండ్ లగ్జరీ ప్రాపర్టీలలో పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. భారతదేశంలోని ఐదు నగరాలు ఈ పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉంది. ఐదు నగరాల్లో ఒకటి హైదరాబాద్ కావడం విశేషంగా చెప్పొచ్చు.భారత ఉపఖండంలో ట్రంప్ బ్రాండ్ను పరిచయం చేసిన కల్పేష్ మెహతా ప్రమోట్ ఇప్పుడు ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నారు. ఢిల్లీ ఆధారిత ట్రిబెకా డెవలపర్స్తో కలిసి ట్రంప్ కంపెనీ ప్రత్యేకమైన లైసెన్సింగ్ ఒప్పందాన్ని కలిగి ఉంది. ట్రంప్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ జూనియర్ సమక్షంలో కల్పేష్ ఈ పెట్టుబడులను అధికారికంగా ప్రకటించారు.ట్రిబెకా డెవలపర్లు ట్రంప్కు చెందిన రూ. 2500 కోట్ల విలువైన లగ్జరీ ప్రాపర్టీలలో పెట్టుబడి పెట్టనున్నారు. బెంగళూరు హైదరాబాద్ ముంబై పూణె ఢిల్లీ ఎన్సీఆర్లలో ఒక్కో ప్రాజెక్టు ప్లాన్ చేస్తున్నారు. ఈ నగరాలతో పాటు చండీగఢ్ మరియు లూథియానాలో ప్రాజెక్టులు పరిశీలనలో ఉన్నాయి. 5000 కోట్ల విలువైన మొత్తం డజను ప్రాజెక్టులు ప్రతిపాదించబడ్డాయి. అయితే ప్రారంభ పెట్టుబడి పైన వీరిద్దరూ చర్చలు జరుపుతున్నారు.ట్రంప్ టవర్లు ప్రస్తుతం పూణె ముంబై గుర్గావ్ మరియు కోల్కతాలో ఉన్నాయి. తాజా పెట్టుబడి ప్రతిపాదనతో ట్రంప్ ఆర్గనైజేషన్ దక్షిణ భారతదేశంలోకి అడుగు పెడుతోంది. మన హైదరాబాద్ లోనూ ట్రంప్ రియల్ ఎస్టేట్ చేయనుండడం విశేషంగా మారింది.వచ్చే 12 నెలల్లోనే 7-8 ప్రాజెక్టులపై రూ.5000 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నారు. ఇందులో 2500 కోట్లను ట్రంప్ ఆర్గనైజేషన్ ప్రారంభించే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులపై వెచ్చించనున్నారు.

ఆర్బీఐ వద్దన్నా.. జగన్ ప్రభుత్వం మరో రూ.2300 కోట్ల కొత్త అప్పులు!

అమరావతి డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని మీడియాలో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. డిసెంబర్ నెల రెండు వారాలు గడిచిపోయినా ఇంతవరకు చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెన్షన్లు చెల్లించలేదని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. జీతాలు పింఛన్ల రూపంలో రూ.2500 కోట్లు చెల్లించాల్సి ఉందని ప్రధాన మీడియా పేర్కొంది.ఇలాంటి పరిస్థితుల్లో మరో రెండు కార్పొరేషన్లను అడ్డం పెట్టుకుని జగన్ ప్రభుత్వం మరో రూ.2300 కోట్లు అప్పు తెచ్చుకుందని ప్రధాన మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కొత్తగా తెచ్చిన ఈ అప్పుల్లో దాదాపు రూ.2000 కోట్ల వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కి ఓవర్ డ్రాఫ్ట్ (ఓడీ) కింద చెల్లించాల్సిన మొత్తమేనని మీడియా కథనాలు వివరిస్తున్నాయి.డిసెంబర్ 17వ తేదీలోగా తమ ఓవర్ డ్రాఫ్ట్ (ఓడీ) అప్పు చెల్లించకపోతే రాష్ట్ర ప్రభుత్వ చెల్లింపులు పూర్తిగా నిలిపివేస్తామని ఆర్బీఐ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఆ సమయానికి ఇంకా రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 40 శాతం వేతనాలు కూడా చెల్లించలేదని సమాచారం. దీంతో ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సంక్రాంతి తర్వాత నుంచి తమ డిమాండ్లను సాధించుకోవడానికి ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవ ుతున్నాయి.దీంతో జగన్ ప్రభుత్వం తాజాగా మరో రెండు కార్పొరేషన్ల పేరుతో బ్యాంకుల నుంచి రూ.2300 కోట్ల అప్పు తెచ్చిందని ప్రధాన మీడియా చెబుతోంది. ఈ మేరకు డిసెంబర్ 13న యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.2300 కోట్ల అప్పు జగన్ ప్రభుత్వం అప్పు తెచ్చింది. ఇందులో రూ.2వేల కోట్లను ఓడీ కింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించిందని తెలుస్తోంది. మిగిలిన మొత్తంతో పెండింగ్లో ఉన్న జీతాలను కొంత మేరకు చెల్లించిందని అంటున్నారు. ఉద్యోగులకు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించాలంటే మళ్లీ ఆర్బీఐ దగ్గర ఓవర్ డ్రాఫ్ట్ (ఓడీ)కి వెళ్లాల్సిందేనని చెబుతున్నారు. మరోవైపు.. వేజ్ అండ్ మీన్స్ స్పెషల్ డ్రాయల్ లిమిట్స్ రూపంలో దాదాపు రూ.2500 కోట్లు ఇప్పటికీ ఆర్బీఐకి చెల్లించాల్సి ఉందని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.కార్పొరేషన్లకు అప్పులివ్వకూడదని గతంలోనే బ్యాంకులకు ఆర్బీఐ పలు మార్గదర్శకాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఒకవేళ కార్పొరేషన్లకు అప్పులు ఇవ్వాల్సి వస్తే వాటికి తిరిగి కట్టే స్తోమత ఉందో లేదో చూసుకోవాలని ఆర్బీఐ సూచించింది. అలాగే ఆ అప్పును కార్పొరేషన్ల పనులు అభివృద్ధికే వెచ్చిస్తున్నారో లేదో చూడాల్సిన బాధ్యత కూడా బ్యాంకులకు ఉంది అని ఆర్బీఐ స్పష్టంగా పేర్కొంది.అయితే ఆర్బీఐ ఆదేశాలను కొన్ని బ్యాంకులు పట్టించుకోవడం లేదని ప్రధాన మీడియా పేర్కొంది. ముఖ్యంగా బ్యాంక్ ఆఫ్ బరోడా యూనియన్ బ్యాంకు జగన్ ప్రభుత్వానికి సొంత బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ రెండు బ్యాంకులే మళ్లీ రూ.2300 కోట్లు జగన్ ప్రభుత్వానికి అప్పు ఇవ్వడం గమనార్హం.

అటవీశాఖ పరిశోధన కేంద్రాలను బలోపేతం చేస్తాం.. పెద్దిరెడ్డి

అమరావతి డిసెంబర్ 15:అటవీశాఖ పరిశోధన కేంద్రాలను బలోపేతం చేస్తామని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. అటవీశాఖపై మంత్రి పెద్దిరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కపిల తీర్థం నుంచి జూపార్కు వరకు మెమో ట్రైన్ ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతిలోని బయోట్రిమ్ ద్వారా రైతులకు మేలుజాతి మొక్కలను అందజేస్తామన్నారు. బయోడైవర్సిటీ బోర్డు ద్వారా అరుదైన జీవ, జంతుజాలం పరిరక్షణ చేస్తామన్నారు.

సర్దార్ పటేల్ వర్ధంతి నాడు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:శ్రీ సర్ దార్ పటేల్ వర్ధంతి నాడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయన కు శ్రద్ధాంజలి ఘటించడం తో పాటు భారతదేశాని కి శ్రీ సర్ దార్ పటేల్ అందించిన చిర స్థాయి లో నిలచిపోయేటటువంటి తోడ్పాటు ను ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చుకొన్నారు.

"శ్రీ సర్ దార్ పటేల్ వర్ధంతి సందర్భం లో ఆయన కు నేను శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. భారతదేశాని కి ఆయన అందించినటువంటి చిరస్థాయి లో నిలచిపోయే తోడ్పాటు ను, ప్రత్యేకించి మన దేశాన్ని ఏకం చేయడం లో, అలాగే మన దేశం యొక్క సర్వతోముఖ అభివృద్ధి కి ఉత్తేజాన్ని ఇవ్వడం లో ఆయన తోడ్పాటు ను స్మరించుకొంటున్నాను." అని పేర్కొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రజనీకాంత్.. అమీన్ పీర్ దర్గాని దర్శించుకోనున్న సూపర్ స్టార్

తిరుపతి డిసెంబర్ 14:తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తమిళ సూపర్స్టార్ రజనీకాంత్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. స్వామివారి ప్రత్యేక పూజల అనంతరం.. రజనీకాంత్ దంపతులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కాగా, రజనీకాంత్ కడప అమీన్పీర్ దర్గాను దర్శించుకోనున్నారు. ఆయనతోపాటు మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ కూడా దర్గాకు వెళ్లనున్నారు. ప్రత్యేక పూజల అనంతరం.. ఆలయ అర్చకులు రజనీకాంత్ కు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు. శ్రీవారి దర్శనం కోసం రజనీకాంత్ బుధవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. టీఎస్ఆర్ అతిథి గృహం వద్ద ఆయనకు టీటీడీ రిసెప్షన్ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఓఎస్డీ రామకృష్ణ స్వాగతం పలికారు.

అన్న క్యాంటీన్ లో రూ.2కే చికెన్ బిర్యానీ.. అందుబాటులోకి తెచ్చిన హీరో బాలకృష్ణ

అమరావతి డిసెంబర్ 14:ఓ పక్క సినిమాలు..టీవీ షో..మరోపక్క రాజకీయాలతో బిజీగా ఉన్నారు హీరో నందమూరి బాలకృష్ణ. కాగా బాలయ్య ప్రస్తుతం హిందూపురం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్న క్యాంటీన్ ద్వారా అతి తక్కువ ధరకే సొంత ఖర్చులతో హిందూపురం ప్రజలకు భోజన సౌకర్యాన్ని బాలయ్య అందుబాటులోకి తెచ్చారు. అలాగే మొబైల్ వైద్య శాలను కూడా హిందూపురం ప్రజలకు బాలకృష్ణ అందుబాటులోకి తెచ్చి సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్న క్యాంటీనులు పెట్టి 200 రోజులు పూర్తి కావడం మరోవైపు తన తండ్రి ఎన్టీఆర్ శత జయంతి కావడంతో రూ.2కే చికెన్ బిర్యానీని అందుబాటులోకి తెచ్చారు బాలకృష్ణ.

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.2కే కిలోబియ్యం పథకానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాలయ్య ఆ కార్యక్రమాన్ని మనసులో పెట్టుకుని అన్న క్యాంటీన్ ద్వారా రూ.2కే నిత్యం భోజనం అందిస్తున్నారు. ఇప్పుడు రూ.2కే చికెన్ బిర్యానీని అందుబాటులోకి తెచ్చారు. అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి 200 రోజులు పూర్తి కావడంతో రూ.2కే చికెన్ బిర్యానీ.. గుడ్డు.. స్వీటును 500 మందికి అందించారు. హిందూపురం ప్రభుత్వాస్పత్రి వద్ద ఈ కార్యక్రమాన్ని టీడీపీ నేతలు నిర్వహించారు. రూ.2 కే చికెన్ బిర్యానీ స్వీటు గుడ్డు అందిస్తుండటంతో దీని కోసం ప్రజలు బారులు తీరారు. మ

విజయవాడలో.. విదేశీ ఉద్యోగాల పేరుతో భారీ మోసం..

అమరావతి డిసెంబర్ 15:విదేశీ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను భారీ మోసం చేసిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో చోటుచేసుకుంది. దయల్ ఇన్ స్టిట్యూట్ మోసం ఘటన విజయవాడలో వెలుగుచూసింది. బందరు రోడ్డులోని ఆఫీసు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు వల వేశారు. ప్రభుత్వ, విదేశీ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక్కొక్కరి నుంచి రూ.5లక్షల టోకరా వేశారు. 30మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇన్ స్టిట్యూట్ యజమాని సిద్ధార్థ్ వర్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు కృషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు చట్టాలను చేసే అధికారాన్నికేంద్రం రాష్ట్రప్రభుత్వాలకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు నిబంధనలను రూపొందించే అధికారాన్ని గనులు, ఖనిజాలు (అభివృద్ధి ఉ క్రమబద్ధీకరణ) చట్టం (ఎంఎండిఆర్ యాక్ట్) 1957 లోని సెక్షన్ 23సి అధికారమిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక గెజెట్‌లో నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా అక్రమ మైనింగ్, రవాణా, ఖనిజాల నిల్వ చేయడాన్ని, దానికి సంబంధించిన ప్రయోజనాలను నిరోధించేందుకు నిబంధనలను చేయవచ్చు.

చట్టంలోని సెక్షన్ 23 (సి) అంశాలకు అనుగుణంగా మొత్తం 22 రాష్ట్ర ప్రభుత్వాలు – ఆంధ్రప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, ఝార్ఖండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మఘాలయ, నాగాలాండ్, పశ్చిమ బెంగాల్‌లు అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు నిబంధనలను రూపొందించాయి.

అంతేకాకుండా, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు గనుల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని కార్యాలయమైన ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్‌కు ఇచ్చిన సమాచారం మేరకు, రాజస్థాన్ సహా దేశంలోని పలు రాష్ట్రాలలో 2019-2020 నుంచి 2021-2022 కాలానికి అక్రమ మైనింగ్ కేసులు, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలకు సంబంధించిన వివరాలుఅనెక్చర్ -1లో ఇవ్వడం జరిగింది.

ముడి ఉక్కు ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:జాతీయ ఉక్కు విధానం, 2017 కింద 300 మిలియన్ టన్నుల ముడి ఉక్కు (స్టీల్) ఉత్పత్తి సామర్థ్యపు లక్ష్యం కేవలం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ఉక్కు పరిశ్రమకు నిర్దేశించింది.

ప్రస్తుత స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ముడి ఉక్కు ఉత్పాదక సామర్థ్యం ఏడాదికి 20.63 మిలియన్ టన్నులుగా ఉంది.

ఆధునీకరణ, విస్తరణ కార్యక్రమాల కింద ప్రభుత్వం సెయిల్‌లో పెట్టుబడులు పెట్టదు. దీనికి సంబంధించిన ధనాన్ని సెయిల్ తన అంతర్గత వనరులు, రుణాల ద్వారా సేకరించి, ఖర్చు చేస్తుంది.

ఈ సమాచారాన్ని ఉక్కు ఉ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే బుధవారంనాడు లోక్‌సభకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన జవాబులో వెల్లడించారు.

ప్రమాదవశాత్తూ చెరువులో పడి.. తల్లీ, ఇద్దరు పిల్లలు మృతి

అమరావతి డిసెంబర్ 15: చెరువులో బట్టలు ఉత్తుక్కొవడానికి వెళ్లిన తల్లీ..ఇద్దరు పిల్లలను చెరువు మింగేసింది. తిరుపతి జిల్లా ఓజిలి మండలంలోని కొత్తపేట గిరిజన కాలనీకి చెందిన కోట్లపాటి సునీత (32) ఆమె కుమార్తె వైష్ణవి (9), కుమారుడు వరుణ్ తేజ (2)లు గురువారం మధ్యాహ్నం గిరిజన కాలనీకి సమీపంలో ఉన్న చెరువు వద్దకు బట్టలు ఉతికేందుకు వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు చెరువులో పడి తల్లీ, బిడ్డలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనతో గిరిజన కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పాల్వంచలో భూకంపం.. ఇళ్లను వదిలి బయటికి పరుగులు తీసిన జనం

అమరావతి డిసెంబర్ 15:పాల్వంచలో భూకంపం వచ్చింది. ఈ ఘటనలో భూమి కంపించడంతో పాటు శబ్దాలు కూడా వచ్చాయి. దాంతో ప్రజలు ఇళ్లను వదిలి బయటికి పరుగులు తీశారు.. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో చోటు చేసుకుంది. ఈ ప్రకంపనలో ఇంట్లోని వస్తువులు కూడా కిందపడిపోయినట్లు స్థానికులు వెల్లడించారు. నేటి మధ్యాహ్నం 2.13 గంటల సమయంలో ఒక్కసారిగా భూకంపం రావడంతో పాల్వంచలో భయాందోళనకర పరిస్థితి నెలకొంది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్ర 3.2గా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు.

తెలంగాణ రచయితల సంఘం

ఆహ్వానం

24.12.2022 శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం మొదటి అంతస్తు హాలు, బాగ్ లింగంపల్లి, హైదరాబాదు.

తెలుగుభాష - ఆధిపత్యాలు

సదస్సు

ఆహ్వానం : కందుకూరి శ్రీరాములు
తెరసం జంట నగరాల శాఖాధ్యక్షులు

అధ్యక్షత : డా. నాళేశ్వరం శంకరం
తెరసం రాష్ట్ర అధ్యక్షులు

ప్రస్తావన : డా. వి. శంకర్
తెరసం రాష్ట్రప్రధాన కార్యదర్శి

ప్రసంగాలు :

1. తెలుగుభాష-సాహిత్య ప్రభావం
ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
ప్రముఖ సాహిత్య విమర్శకులు

2. తెలుగు-వివిధ భాషలు-ఆధిపత్యాలు
డా. నలిమెల భాస్కర్
ప్రముఖ భాషావేత్త

3. తెలుగుభాష-ప్రసార మాధ్యమాలు-ప్రభావాలు
డా. కె. శ్రీనివాస్
సంపాదకులు, ఆంధ్రజ్యోతి

4. భాషాధిపత్యాలు-ఉద్యమాలు-తెలుగు
డా. నందిని సిధారెడ్డి
ప్రముఖ కవి

మీరు తప్పక రావాలని మనవి.

--- తెలంగాణ రచయితల సంఘం

చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లపై ఢిల్లీలో స్పీడ్ పెంచిన వైసీపీ నేతలు

-బీసీ మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం

-అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ చర్చ

అమరావతి డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంటు రాజ్యసభల్లో వైసిపి రాజ్యసభ ఫ్లోర్ లీడర్ వి విజయసాయి రెడ్డి ,రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనతో చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ అంశాన్ని ఓకే సమావేశంలోనే ఇద్దరు ప్రస్తావించడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్, హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ సమాచార సినిమాటోగ్రఫీ బీసీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ గారితో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ ఈ విషయాన్ని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ గారికి తెలియజేస్తూ చట్టసభలో రిజర్వేషన్ అంశాన్ని మరికొన్ని జాతీయ పార్టీలు కూడా లేవనెత్తితే చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ పెద్ద ఎత్తున చర్చగా మారిందని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆరోజు ఆర్టికల్ 340 పేరుతో బీసీల రిజర్వేషన్ అంశాన్ని ఏ కుల జనాభా ఎంత మంది ఉంటే అంత మంది చట్టసభల్లో ఉండాలని పొందుపరచడం జరిగిందని ఈ విషయంలో జాతీయ రాజకీయ పార్టీలు అన్నిటిని ఏకం చేసే అవకాశం వైసిపి ఆర్ కృష్ణయ్య గారికి రాజ్యసభ ఇచ్చి బీసీల్లో చట్టసభల్లో రిజర్వేషన్ అంశానికి ఒక ఆయుధం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కర్రి వేణుమాధవ్ అభినందనలు తెలిపారు.

పట్టు పట్టి, అర్హత సాధించి.. 800 మీటర్ల పరుగులో మహిళా అభ్యర్థులు

కరీంనగర్, డిసెంబర్ 15:పురుషుల తో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు పోలీసు శాఖ అర్హత పరీక్షల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ముందు ఉంటామని పరుగు,దేహదారుఢ్య అర్హత పరీక్షల్లో పాల్గొంటున్నారు. రెండు రోజులుగా కరీంనగర్ పోలీసు శిక్షణ కేంద్రం(సీటీసీ)లో మహిళా అభ్యర్థులకు అర్హత పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన పరీక్షల్లో 888 మంది అర్హత సాధించారంటే అర్థం చేసుకోసుకోవచ్చు వారు ఎంతగా శ్రమిస్తున్నారో. సోమవారం జరిగిన అర్హత పరీక్షల నిర్వహణకు 1234 మందికి అడ్మిట్ కార్డులు జారీ చేశారు.ఇందులో 97 మంది గైర్హాజయ్యారు.మిగిలిన 1137 మందిలో 62 మంది అనారోగ్యం, ఇతర కారణాలు చూపుతూ ధ్రువ పత్రాలు సమర్పించారు.పోటీల్లో పాల్గొన్న 1075 మందిలో 187 మంది అర్హత పోటీల్లో విఫలమయ్యారు. కొత్తపల్లి మండలం రేకుర్తికి చెందిన అంకిత 800 మీటర్ల పరుగు పూర్తి చేసే క్రమంలో కింద పడిపోగా కుడి కాలుకు గాయమైంది.108 వాహనంలో మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.అర్హత పరీక్షలను కరీంనగర్ సీపీ వి.సత్యనారాయణ, అదనపు డీసీపీ చంద్రమోహన్ తదితరులు పర్యవేక్షించారు.

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు పెరిగిన బొగ్గు సరఫరా

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:దేశంలో బొగ్గు కొరత లేదు. 2022-23 సంవత్సరంలో (2022 నవంబర్ నాటికి)దేశంలో 524.2 మిలియన్ టన్నుల(తాత్కాలిక వివరాలు) బొగ్గు ఉత్పత్తి అయ్యింది. గత ఏడాది ఇదే సమయానికి దేశంలో 448.1 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ యాదాద్రి ఇంతవరకు బొగ్గు ఉత్పత్తి దాదాపు 17% పెరిగింది.అదేవిధంగా దేశంలో 2022-2023 లో (2022 నవంబర్ వరకు) దేశంలో 558.24 మిలియన్ టన్నుల (తాత్కాలికం) బొగ్గు సరఫరా/పంపిణీ జరిగింది. గత సంవత్సరం ఇదే కాలంలో జరిగిన 521.08 మిలియన్ టన్నుల సరఫరా/పంపిణీ తో పోల్చితే దాదాపు 7.33 % వృద్ధిని సాధించింది.

2022-23 లో విద్యుత్ రంగంలో పెరిగిన బొగ్గు వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని సీఐఎల్ 380.58 మిలియన్ టన్నుల (2022 నవంబర్ వరకు) (తాత్కాలిక సమాచారం) బొగ్గు సరఫరా చేసింది గత ఏడాది ఇదే సమయానికి జరిగిన 339.8 మిలియన్ టన్నుల సరఫరా తో పోల్చి చూసే ఈ ఏడాది ఇంతవరకు సరఫరా 12% పెరిగింది.

బొగ్గు సరఫరాకు సంబంధించి విద్యుత్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి వివిధ మంత్రిత్వ శాఖల ప్రతినిధులతో ఒక ఉప సంఘం ఏర్పాటయింది. విద్యుత్ మంత్రిత్వ శాఖలు, బొగ్గు మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (అఇం), కోల్ ఇండియా లిమిటెడ్ (అఎఒ) మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటైన అంతర్-మంత్రిత్వ శాఖ ఉప సంఘం తరచూ సమావేశం అవుతూ పరిస్థితిని సమీక్షిస్తోంది. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా మెరుగు పరచడానికి, విద్యుత్ రంగంలో అనుకోకుండా ఎదురయ్యే సమస్యల పరిష్కారం, అత్యవసర బొగ్గు నిల్వలు లాంటి అంశాలపై సంఘం నిర్ణయాలు తీసుకుంటుంది. దీనితో పాటు బొగ్గు ఉత్పత్తి ఎక్కువ చేయడానికి, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి రైల్వే బోర్డు చైర్మన్, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి మరియు విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సభ్యులుగా మరో అంతర్-మంత్రిత్వ శాఖ కమిటీ ఏర్పాటు అయ్యింది. నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శి ,సిఈఏ ఛైర్‌పర్సన్ ప్రత్యేక ఆహ్వానితులుగా అవసరమైన సమయంలో సహకారం అందిస్తారు.క్యాప్టివ్ బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు పంపిణీ జరుగుతున్న తీరును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారు.

భారతదేశంలో ఇంధనానికి ప్రధాన వనరుగా బొగ్గు ఉంది. బొగ్గు డిమాండ్ పెరుగుతూ 2030-2035 నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని దేశంలో బొగ్గు లభ్యతను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ క్రింది చర్యలు అమలు చేస్తోంది.

కోల్ ఇండియా లిమిటెడ్ (అఎఒ) గనుల నుంచి మెరుగైన బొగ్గు ఉత్పత్తి – ఇప్పటికే ఉన్న గనుల సామర్థ్యంతో పాటు కొత్త గనులు/ప్రాజెక్టుల నిర్వహణ.

గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2021 చట్టం నిబంధనలు కఠినంగా అమలు చేసి క్యాప్టివ్ గనుల యజమానులు (అణు ఖనిజాలు కాకుండా) వారి వార్షిక ఖనిజ (బొగ్గుతో సహా) ఉత్పత్తిలో 50% వరకు అవసరాలను తీర్చిన తర్వాత బహిరంగ మార్కెట్‌లో విక్రయించడానికి వీలు కల్పించడం మెరుగైన సరఫరా, రైలు ప్రాజెక్టులు , సమీకృత బొగ్గు రవాణా ద్వారా బొగ్గు సరఫరా ఎక్కువ చేయడం ఉత్పత్తి ఎక్కువ చేయడానికి పెద్ద ఎత్తున బొగ్గు ఉత్పత్తి విధానాలు అమలు చేయడం, ఈఆర్సీ, కార్యకలాపాల డిజిటలైజేషన్ ద్వారా గనుల సామర్థ్యాన్ని పెంచడం..బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ. బొగ్గు గనులను త్వరితగతిన ప్రారంభించేలా చూసేందుకు అవసరమైన అనుమతులను ఏక గవాక్ష విధానంలో మంజూరు చేయడం. బొగ్గు, గనులు మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

కర్ణాటకలోని బెంగళూరులో జి 20 ఇండియా ప్రెసిడెన్సీ కింద భారతదేశం మొదటి జి 20 ఫైనాన్స్ , సెంట్రల్ బ్యాంక్డిప్యూటీల సమావేశానికి భారత్ ఆతిథ్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:భారత అధ్యక్ష హయాంలో మొదటి జి 20 ఫైనాన్స్ , సెంట్రల్ బ్యాంక్ ప్రతినిధుల సమావేశం 2022 డిసెంబర్ 13-14 తేదీలలో కర్ణాటకలోని బెంగళూరులో ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ అజయ్ సేథ్, రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ మైఖేల్ పాత్ర అధ్యక్షతన జరిగింది.

జీ20 సభ్యదేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో సహా 160 మందికి పైగా విదేశీఔత్సాహిక ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశం భారత అధ్యక్ష హోదా కింద జీ-20 ఫైనాన్స్ ట్రాక్ ప్రారంభాన్ని సూచిస్తుంది.

రెండు రోజుల సమావేశంలో ఏడు చర్చా సెషన్లు, రెండు సైడ్ ఈవెంట్లనునిర్వహించారు. వివిధ కళారూపాల ప్రదర్శన ద్వారా కర్ణాటక సాంప్రదాయ , సమకాలీన సంస్కృతిని ప్రతినిధులకు అందించారు.

ప్రధాన మంత్రి శ్రీ న శ్రీరేంద్ర మోదీదార్శనిక తను, భారత ప్రెసిడెన్సీ జి20 థీమ్ ను దృష్టిలో పెట్టుకొని ఈ ఓసమావేశం ఎజెండాను రూపొందించారు. వివిధ వర్క్ స్ట్రీమ్ ల్లో 2023 సంవత్సరానికి భారతదేశ జి 20 ఫైనాన్స్ ట్రాక్ ప్రాధాన్యతలపై జి 20 సభ్యుల అభిప్రాయాలను కోరే లక్ష్యంతో ఈ సమావేశం జరిగింది. ప్రతినిధుల సమావేశం సందర్భంగా '21వ శతాబ్దపు భాగస్వామ్య గ్లోబల్ సవాళ్లను పరిష్కరించడానికి ఎండిబిలను బలోపేతం చేయడం' అనే అంశంపై ఒక సైడ్ ఈవెంట్ జరిగింది.నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ శ్రీ సుమన్ బేరీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సరిహద్దు సవాళ్లను పరిష్కరించడంలో ఎండిబిలు దేశాలకు ఎలా సహాయపడతాయనే అంశాన్ని చర్చించడంపై దృష్టి సారించారు. అమెరికా ఫైనాన్స్ డిప్యూటీ అండీ బాకోల్, సౌదీ అరేబియా ఫైనాన్స్ డిప్యూటీ ర్యాద్ అల్ ఖరీఫ్, ఏడీబీ డైరెక్టర్ జనరల్ టోమోయుకి కిమురా, జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ దేవేశ్ కపూర్ ప్యానలిస్టులుగా పాల్గొని ఈ అంశంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. 'క్లైమేట్ రిస్క్ మేనేజ్ మెంట్ అండ్ గ్రీన్ ఫైనాన్సింగ్ లో సెంట్రల్ బ్యాంకుల పాత్ర' అనే అంశంపై మరో సైడ్ ఈవెంట్ కూడా జరిగింది.

ఎక్కువ మంది జి 20 ప్రతినిధి వర్గాలు, ఆహ్వానితులు , అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు బెంగళూరు సమావేశానికి భౌతికంగా హాజరు కావడం సవాళ్లతో కూడిన ప్రపంచ ఆర్థిక వాతావరణం మధ్య.భారతదేశ జి 20 అధ్యక్ష హోదాకు మద్దతు ఇవ్వడంలో ప్రపంచ నిబద్ధతను చాటుతోంది.

"వసుధైక కుటుంబం", "ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు" అనే ఇతివృత్తాన్ని ప్రతిబింబిస్తూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ , ప్రమాదాలకు సంబంధించిన అంశాలపై, బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకులను (ఎండిబి) బలోపేతం చేయడం, ప్రపంచ రుణ దుర్బలత్వాన్ని నిర్వహించడం, ఆర్థిక వాతావరణ చర్య , సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డిజి) కు నిధులు సమకూర్చడం, రేపటి స్థితిస్థాపక, సమ్మిళిత ,స్థిరమైన నగరాల నిర్మాణంపై చర్చలు దృష్టి సారించాయి.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఫ్రేమ్ వర్క్ వర్కింగ్ గ్రూప్ ప్రాధాన్యతలపై మొదటి సెషన్ లో, జి 20 సభ్యులు అంతర్జాతీయ ద్రవ్యోల్బణం, ఆహార , ఇంధన అభద్రత, వాతావరణ మార్పుల స్థూల ఆర్థిక ప్రభావాలతో సహా ప్రపంచ ఆర్థిక సవాళ్లపై చర్చించారు.

అంతర్జాతీయ ఫైనాన్షియల్ ఆర్కిటెక్చర్ సెషన్ లో, ప్రతినిధులు బహుళపాక్షిక అభివృద్ధి బ్యాంకుల (ఎండిబి) బలోపేతంతో సహా వివిధ అంశాలపై చర్చించారు. ప్రపంచ రుణ సంక్షోభం, మూలధన ప్రవాహాలు , ప్రపంచ ఆర్థిక భద్రతా వలయంతో సహా కీలక అంశాలపై 2023 లో చేపట్టాల్సిన కార్యాచరణ పై అభిప్రాయాలను పంచుకున్నారు.

మౌలిక సదుపాయాల సెషన్ లో, "రేపటి ఫైనాన్సింగ్ సిటీస్: సమ్మిళిత, స్థితిస్థాపక స్థిరమైన" సహా మౌలిక సదుపాయాల వర్కింగ్ గ్రూప్ 2023 కోసం భారతదేశ ప్రాధాన్యతలపై చర్చలు జరిగాయి.

సుస్థిర ఆర్థిక సమస్యలపై సభ్యులు- సుస్థిర , స్థితిస్థాపక ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి వీలుగా వాతావరణ చర్యతో సహా.సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డిజి) కోసం ఫైనాన్సింగ్ పై అభిప్రాయాలను పంచుకున్నారు,

ఒ.ఇ.సి.డి/జి 20 సమ్మిళిత ఫ్రేమ్ వర్క్ కింద అభివృద్ధి చేయబడుతున్న రెండు స్తంభాల పన్ను ప్యాకేజీ పురోగతిని పర్యవేక్షించడం, పన్ను పారదర్శకతను పెంచడం , పన్నులపై బహుపాక్షిక సామర్థ్య నిర్మాణంతో సహా 2023 కోసం ప్రాధాన్యతా రంగాలపై అంతర్జాతీయ పన్నుల గురించి సెషన్ లో గణనీయమైన చర్చలు జరిగాయి.

గ్లోబల్ హెల్త్ సెషన్ లో, జి 20 ప్రతినిధులు చర్చల్లోకి ప్రధాన ప్రాంతీయ సంస్థలను ఆహ్వానించడం ద్వారా తక్కువ ఆదాయ దేశాల స్వరాన్ని విస్తరించడంతో సహా.

ఆర్థిక ,ఆరోగ్య మంత్రిత్వ శాఖల మధ్య మహమ్మారి నివారణ సంసిద్ధత ,ప్రతిస్పందన (పిపిఆర్) మధ్య సమన్వయ ఒప్పందాన్ని బలోపేతం చేయడం గురించి చర్చించారు,

ఈ సమావేశం చివరి సెషన్ లో ఫైనాన్షియల్ సెక్టార్ , ఫైనాన్షియల్ ఇంక్లూజన్ సమస్యలను చర్చించారు. ఆర్థిక రంగ పరిణామాలు,ప్రజల కేంద్రీకృత దృష్టి ద్వారా ఆర్థిక సమీకృతాన్ని ముందుకు తీసుకెళ్లే విధానాలపై చర్చలు దృష్టి సారించాయి. సముచిత ఆర్థిక నిబంధనలు ,ఉమ్మడి విధానం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం కోసం ప్రాధాన్యతలపై ప్రతినిధులు అభిప్రాయాలను పంచుకున్నారు.

మొత్తం మీద, 2023 లో భారతదేశ జి- 20 ఫైనాన్స్ ట్రాక్ ఎజెండా లోని ప్రతిపాదిత ప్రాధాన్యతలకు సమావేశంలో విస్తృత మద్దతు లభించింది. భారత జి-20 ప్రెసిడెన్సీ సమయంలో ఎజెండా అంశాల మరింత అభివృద్ధి అనేది ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంక్ డిప్యూటీలు విస్తృత శ్రేణి దృక్కోణాలను సూచించే అభిప్రాయాలతో సుసంపన్నం అవుతుంది.ఈ చర్చలు ఫిబ్రవరి 23 నుంచి 25 వరకు కర్ణాటకలోని బెంగళూరులో జరిగే మొదటి జి 20 ఆర్థిక మంత్రులు , సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశానికి మార్గం సుగమం చేస్తాయి.

పంచాయతీ అభివృద్ధి సూచిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:పంచాయితీ అభివృద్ధి సూచిక (పీడీఐ) రూపకల్పన కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/విభాగాల సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇందులో సభ్యులు ఉంటారు. పంచాయితీ అభివృద్ధి సూచిక, ఇతర ఎస్‌డీజీల పురోగతి మార్గాలను అభివృద్ధి చేసేలా స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణకు చెందిన 9 అంశాల సిద్ధం చేస్తారు. పీడీఐ రూపకల్పన కోసం జమ్ము ఉకశ్మీర్ నిర్దిష్ట స్థానిక సూచికలు సహా ఏ రాష్ట్రం/యూటీ కూడా ఏర్పాటు కాలేదు.

పంచాయతీ రాజ్ సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు, సభ్యుల కోసం ఈ పథకాన్ని మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. పంచాయతీ రాజ్ సంస్థలను బలోపేతం చేయడం కోసం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, సభ్యుల పనితీరు పెంపు, శిక్షణ మీద దృష్టి సారించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌ను 2022-23 నుంచి 2025-26 వరకు అమలు చేయడానికి ప్రభుత్వం ఆమోదించింది.

కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కపిల్ మోరేశ్వర్ పాటిల్ ఈ సమాచారాన్ని లిఖితపూర్వక సమాధానంగా ఇవాళ రాజ్యసభకు సమర్పించారు.

సిఎస్ఈ-2022 నుండి సిఎస్ఈ-2030 వరకు ప్రతి సంవత్సరం డైరెక్ట్ రిక్రూట్ ఐఏఎస్ అధికారులను సిఫార్సు చేయడానికి ఒక కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: సిఎస్ఈ-2022 నుండి సిఎస్ఈ-2030 వరకు ప్రతి సంవత్సరం డైరెక్ట్ రిక్రూట్ ఐఏఎస్ అధికారులను తీసుకోవాలని సిఫార్సు చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఉ టెక్నాలజీ; ఎర్త్ సైన్సెస్; ఎంఓఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు తెలియజేశారు.

లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానంలో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ సీఎస్ఈ ద్వారా తీసుకునే ఐపీఎస్‌ల సంఖ్య సీఎస్ఈ-2020 నుండి 200కి పెంచబడిందని అలాగే ఐఎస్ఎస్‌ల సంఖ్య 2022లో 150కి పెరిగిందని తెలియజేశారు.

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సిఎస్ఇ) ద్వారా సిఎస్ఇ-2021 వరకు ఐఎఎస్ అధికారుల వార్షిక ప్రవేశాన్ని ప్రభుత్వం 180కి పెంచింది.

భారత ప్రభుత్వంలోని వివిధ శాఖలు మరియు మంత్రిత్వ శాఖలలో డిప్యూటీ సెక్రటరీలు/డైరెక్టర్లు/జాయింట్ సెక్రటరీలు/అడిషనల్ సెక్రటరీలు/ సెక్రటరీల పోస్టులను భర్తీ చేయడానికి సిఎస్ఎస్ వివిధ అనుబంధసేవల అధికారులను పరిగణనలోకి తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ అధికారులలో డిప్యుటేషన్ కోసం ఎంపిక చేసిన వారిని ఈ పోస్టుల నియామకాలకు పరిగణనలోకి తీసుకుంటారు.

ఖాళీలు ఏర్పడటం మరియు భర్తీ చేయడం అనేది నిరంతర ప్రక్రియ. ఖాళీగా ఉన్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సి) ప్రతి సంవత్సరం ఐఏఎస్,ఐపీఎస్ మరియు ఐఎస్ఎస్‌లలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన ఖాళీల భర్తీకి పరీక్షలను నిర్వహిస్తుంది. ప్రమోషన్ కోటాలో ఖాళీలను భర్తీ చేయడానికి, రాష్ట్ర ప్రభుత్వాలతో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సి) సెలక్షన్ కమిటీ సమావేశాలను నిర్వహిస్తుంది.

సెస్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం : ఎమ్మెల్యేలు రవి శంకర్, రసమయి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో జరుగుతున్న సెస్ (సహకార విద్యుత్ సరఫరా సంస్థ) ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యేలు రవి శంకర్, రసమయి బాల కిషన్ ధీమాను వ్యక్తం చేశార

సేంద్రీయ వ్యవసాయంలోనూ తెలంగాణ ముందడుగు : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, డిసెంబర్ 15: తెలంగాణ రైతాంగం సేంద్రీయ వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తూ ముందడుగు వేస్తుండడం గర్వించదగ్గ విషయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం రాగన్న గూడెంలో సేంద్రీయ ఎరువులు తయారు చేస్తూ వాటి ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో తెలంగాణ పల్లెలు పచ్చగా మారాయని, రైతులు పసిడి పంటలు పండిస్తున్నారని పేర్కొన్నారు. సేంద్రీయ వ్యవసాయ విధానం ద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. అంతకు ముందు భారత తొలిఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా సర్దార్‌కు మంత్రి నివాళులు అర్పించారు.

భారత దేశ సమగ్రత కోసం పటేల్ చేసిన కృషిని గుర్తు చేశారు. ఉక్కు మనిషి పటేల్ స్ఫూర్తితో భారత సమాఖ్య స్ఫూర్తిని కాపాడేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో భారత్ రాష్ట్ర సమితి విజయం కోసం కంకణ బద్ధులం కావాలని ఆకాంక్షించారు.

తిరుపతి ఎయిర్‌పోర్టులో శ్రీవాణి దర్శనం టికెట్ల కౌంటర్ ప్రారంభం

తిరుపతి డిసెంబర్ 14: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుపతి ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేసిన శ్రీవాణి ట్రస్ట్ ఆఫ్ లైన్ టికెట్ల కౌంటర్‌ను జేఈవో వీరబ్రహ్మం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీవాణి ట్రస్టుకు రూ 10 వేలు విరాళం ఇచ్చి టికెట్ కోసం రూ. 500 చెల్లించే భక్తులకు తిరుమలలో ఆఫ్ లైన్ టికెట్లు జారీ చేసేవారని చెప్పారు.

దేశ విదేశాల నుంచి శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుపతి ఎయిర్‌పోర్టులోనే శ్రీవాణి టికెట్లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే తిరుపతిలోని మాధవం గెస్ట్ హౌస్ లో శ్రీ వాణి ట్రస్ట్ టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు , తిరుపతిలోని మాధవం గెస్ట్ హౌస్ లో శ్రీ వాణి టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేయడం వల్ల దాతలు ముందురోజు తిరుమలకు వచ్చి అవసరమైన పత్రాలు సమర్పించి టికెట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదన్నారు.

ఈ ప్రక్రియలో దాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి టీటీడీ యాజమాన్యం శ్రీవాణి ఆఫ్ లైన్ టికెట్లు తిరుపతిలోనే జారీ చేసి మాధవంలో వారికి వసతి కేటాయించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కౌంటర్ల నిర్వహణకు ముందుకొచ్చిన హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు యాజమాన్యానికి జేఈవో కృతజ్ఞతలు తెలిపారు. టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎయిర్‌పోర్టు డీజీఎం టెర్మినల్ చంద్రకాంత్, కమర్షియల్ మేనేజర్ అవినాష్, టెర్మినల్ మేనేజర్ మజిదీప్, టీటీడీ ఐటీ విభాగం జీఎం సందీప్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఏపి లో కాపు నేతల ఐక్యతా రాగం...

అమరావతి డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్).ఏపీలో ఎన్నికల సీజన్ దగ్గరపడుతోంది. దాంతో పాటుగా రాజకీయాలు హీటెక్కుతున్నాయి. ఏపీలో రాజకీయం అంటే పక్కా కులాల లెక్కలే. ఏపీలో సామాజిక సమీకరణలు తీసుకుంటే కాపులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా కాపుల మద్దతు అత్యవసరం. వారు తలచుకుంటేనే ముఖ్యమంత్రి పీఠం మీద ఎవరైనా కూర్చోనేది.ఇంకోవైపు చూస్తే కాపులకు చిరకాల కోరికగా సీఎం పదవి ఉంది. ఇపుడు కాలం కలసివస్తోంది. జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించారు. నిజానికి 2019 ఎన్నికల నాటికే కాపులు పోలరైజ్ కావాలి కానీ అప్పటికి వైసీపీ వేవ్ బలంగా ఉంది జగన్ కి ఒక్క చాన్స్ ఇవ్వాలన్న ఆలోచన ప్రజలలో ఉంది. దాంతో జనసేనకు కాపులు అంతా గుత్తమొత్తంగా మద్దతు ఇవ్వలేకపోయారు.ఇపుడు చూస్తే ఏపీలో టీడీపీ వైసీపీ పాలన రెండూ చూశారు. దాంతో మూడవ ఆల్టర్నేషన్ గా జనసేన ఉంది. పైగా కాపులకు ఆశదీపంగా ఈ పార్టీ ఉంది. ప్రజారాజ్యం నాటి పొరపాట్లను తిరిగి చేయకుండా అంతా కలసి ఒక్కటిగా ఉంటే ఏపీలో కాపులకు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయగలమన్న కొత్త ఆలోచనలు వస్తున్నాయి. ఆనాడు ప్రజారాజ్యం పార్టీ కర్త కర్మ అన్నీ తానే అయి వ్యవహరించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఇపుడు కాపు నేతల వరస మీటింగుల వెనక ఉన్నారు.ఈ మీటింగులు హైదరాబాద్ విశాఖలలో జరిగాయి ఇపుడు విజయవాడలో జరిగింది. అది కూడా గంటా ఇంట్లో ఒక వైపు కాపునాడు మీటింగ్ ని రంగా వర్ధంతి రోజైన 26న విశాఖలో నిర్వహించడానికి గంటా తెర వెనక అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశారు. తాజాగా పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఇక ఆ పోస్టర్ మీద రంగాతో పాటు పవన్ చిరంజీవి బొమ్మలు ఉండడం కాపులకు సరికొత్త సంకేతంగా కనిపిస్తోంది.ఆనాడు రంగా ఆశించిన రాజ్యాధికారాన్ని సాధించుకోవడానికి ఈనాటికి దారి దొరికింది అన్నట్లుగా కాపునాడు సభ ఈ నెల 26న విశాఖలో చెప్పబోతోంది అని అంటున్నారు. ఇక విజయవాడలో గంటా ఇంట్లో జరిగిన కాపు నేతల మీటింగుకు మరో టీడీపీ నేత బోండా ఉమా బీజేపీ లీడర్ కన్నా లక్ష్మీనారాయణతో పాటు ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన ఎడం బాలాజీ కూడా హాజరయ్యారు.ఈ మీటింగులో అనేక కీలక విషయాలు చర్చించారు అని అంటున్నారు. ఈ నెల 26న జరిగే కాపునాడు కోసం కూడా ఈ మీటింగ్ జరిగింది అని చెబుతున్నారు. అంతే కాదు వచ్చే ఎన్నికల్లో జనసేనకు మద్దతు ఇచ్చేలా కూడా కాపు నాయకులు టర్న్ అవుతున్నారు అని చెబుతున్నారు. పార్టీలకు అతీతంగా కాపు నాయకులు అంతా జనసేన వైపు మొగ్గు చూపుతున్నారు అని అంటున్నారు. ఇక ఈ నెల 26న జరిగే కాపునాడు సభ ఏపీ రాజకీయాలను కీలకమైన మలుపు తిప్పుతుంది అని అంటున్నారు.ఈ సభ ద్వారా ఏపీలో కాపులు కొత్త డిమాండ్లు ముందుకు తెస్తారని రాజకీయంగా ఇప్పటికే కీలకంగా ఉంటున్న అధికార వైసీపీ ప్రతిపక్ష టీడీపీకి మింగుడు పడని విధంగానే కాపునాడు సభ తీర్మానాలు ఉండబోతున్నాయని అంటున్నారు. ఇక్కడ ఇంకో విషయం ఏమిటి అంటే తాజాగా కన్నా లక్ష్మీనారాయణను జనసేన నేత నాదెండ్ల మనోహర్ కలుసుకుని చర్చలు జరిపారు. దాంతో కాపు నేతలు చాలా మంది జనసేనలో చేరే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం మొదలైంది.ఇపుడు చూస్తే కాపునాడు సభను గంటా కనుసన్ననలో నిర్వహించడం ద్వారా కాపులను ఏకం చేసి జనసేన వైపు నడిపించాలి అన్న ఆలోచనలు ఉన్నాయని అంటున్నారు. దానికి నాందిగానే ఈ సభ అంటున్నారు. దానికి వంగవీటి మోహన రంగా కుమారుడు రాధా హాజరవుతారని కూడా తెలుస్తోంది. మొత్తానికి ఏపీలో కాపులు ఏదో సంచలనానికి తెరె తీసేలా ఉన్నారని అంటున్నారు. అవేంటి అన్నది చూడాలీ అంటే ఈ నెల 26 వరకూ ఆగాల్సిందే.

దేశంలో రైతు సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం అనేక చర్యలు అమలు చేస్తోంది.. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:ఆధునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశంలో రైతులకు సాధికారత కల్పించారని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్ అన్నారు. ఢిల్లీలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంక్షేమం కోసం శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం అమలుతో మధ్య దళారుల కబంధ హస్తాల నుంచి రైతులకు విముక్తి కలిగిందని అన్నారు. మధ్య దళారీల దోపిడీ నుంచి రైతులు బయటపడ్డారని అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం అమలుతో ప్రభుత్వం అందిస్తున్న సహకారం రైతులకు నేరుగా అందుతోందని శ్రీ ప్రహ్లాద్ సింగ్ తెలిపారు.ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయంతో రైతులు నూతన అవకాశాలపై దృష్టి సారించారు అని మంత్రి అన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని డిజిటల్ వ్యవసాయ మిషన్ ద్వారా మోదీ ప్రవేశపెట్టిన విత్తనం నుంచి మార్కెట్ విధానం నూతన ఒరవడిని సృష్టించింది అని అన్నారు. ఈ మిషన్ రైతుల జీవన స్థితిగతులను మెరుగు పరిచిందని అన్నారు.

ఇ-నామ్ మండి ద్వారా దేశవ్యాప్తంగా 1.74 కోట్ల మందికి పైగా రైతులను అనుసంధానం చేశామని తెలిపిన శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్ 2.22 లక్షల కోట్ల రూపాయల విలువ చేసే 2.36 లక్షల వ్యాపార లావాదేవీలు ఈ-నామ్ ద్వారా జరిగాయని అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా దేశంలోని 11.37 కోట్ల మంది రైతులు లబ్ధి పొందారని, ఈ పథకం ద్వారా 2.16 లక్షల కోట్ల రూపాయలను నేరుగా ఈ రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర మంత్రి తెలిపారు. డిజిటల్ విప్లవం వల్ల ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరాయన్నారు.ఉపగ్రహం ద్వారా పంటలను పరిశీలిస్తున్నామని చెప్పారు.ఈ పథకానికి 2021-22 సంవత్సరంలో 16,000 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపిన మంత్రి 2016 నుండి 2022 వరకు ఈ పథకంలో 38 కోట్ల మంది రైతులు నమోదు చేసుకున్నారని అన్నారు. ఈ పథకం కింద 1,28,522 రూపాయలకు మించి క్లెయిమ్‌లు చెల్లించి 25,185 కోట్ల రూపాయలను రైతులు బీమా ప్రీమియం గా విడుదల చేశామని పేర్కొన్నారు. ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ యూనియన్ కింద 3,855 కంటే ఎక్కువ ఎఫ్‌పిఓలు నమోదయ్యాయని, 22.71 కోట్ల సాయిల్ హెల్త్ కార్డ్‌లను పంపిణీ చేసి దేశవ్యాప్తంగా 11,531 టెస్టింగ్ లేబొరేటరీలు ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని శ్రీ పటేల్ చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన కు 6,057 కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపిన మంత్రి మోదీ ప్రభుత్వం కేటాయింపులను దాదాపు 136 శాతం పెంచి 15,511 కోట్ల రూపాయలు కేటాయించిందని చెప్పారు.మైక్రో ఇరిగేషన్ ఫండ్ కింద 17.09 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో .4710.96 కోట్ల రూపాయల విలువ చేసే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. నాబార్డ్‌లో 5 000 కోట్ల ప్రారంభ మొత్తంతో మైక్రో ఇరిగేషన్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపిన మంత్రి 10,000 కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ సమకూర్చామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో .7.3 లక్షల కోట్లుగా ఉన్న వ్యవసాయ రుణాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం 2022-23 లో 18.5 లక్షల కోట్లకు పెంచిందని శ్రీ పటేల్ చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో కిసాన్ క్రెడిట్ కార్డు పథకం కింద 6.46 కోట్ల మంది రైతులు ఉంటే నేడు 9.28 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని మంత్రి వివరించారు.

గత ప్రభుత్వ హయాంలో ఎరువుల సబ్సిడీ గా 41,853 కోట్ల రూపాయలు అందించగా మోదీ ప్రభుత్వం యూరియాపై 62,151 కోట్లు (సంచిత) మరియు నాన్ యూరియాపై 40,073 కోట్లు (సంచిత) సబ్సిడీగా అందించిందని అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన కిసాన్ రైలు వ్యవస్థ కింద దేశవ్యాప్తంగా 167 రూట్లలో 2359 రైళ్లు తిరిగాయని, 7.88 లక్షల టన్నులకు పైగా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా జరిగిందని శ్రీ పటేల్ చెప్పారు. కిసాన్ ఉడాన్ కింద 33 కార్గో టెర్మినల్ నుంచి 12 కి పైగా వ్యవసాయ ఉత్పత్తులు రవాణా అయ్యాయని ఆయన తెలియజేశారు. డిజిటల్ విప్లవం వల్ల రైతులు బ్యాంకులను సందర్శించాల్సిన అవసరం లేదని, ఇప్పుడు ప్రతి బ్యాంకు నుంచి ఎన్ఓసీ పొందే ఇబ్బందుల నుంచి రైతులు విముక్తి పొందారని శ్రీ పటేల్ అన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో. భారతదేశం ఆహార ధాన్యాల ఎగుమతి ప్రారంభమైందని తెలిపిన మంత్రి , ముతక ధాన్యాలు, బియ్యం, పంచదార, పాలు తదితర ఎగుమతిలో భారతదేశం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది అని అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో అగ్రి స్టార్టప్‌లు కొత్త చరిత్ర సృష్టిస్తున్నాయని అన్నారు. ఇంతకుముందు వ్యవసాయ రంగంలో కేవలం 100 స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని అయితే గత 7-8 ఏళ్లలో వీటి సంఖ్య 4,000కు పైగా పెరిగిందని శ్రీ పటేల్ తెలియజేశారు.ఇంతకుముందు దేశంలో రెండు మెగా ఫుడ్ పార్క్‌లు మాత్రమే ఉండేవని ఇప్పుడు వాటి సంఖ్య 23కి పెరిగిందని ఆయన అన్నారు. గడువు కంటే చాలా ముందుగానే 2021-22 నాటికి 10% ఇథనాల్ కలపడం లక్ష్యాన్ని భారత్ సాధించిందని తెలిపిన శ్రీ పటేల్ దీనివల్ల రైతులకు సకాలంలో 40,600 కోట్ల రూపాయల చెల్లింపులు జరుగుతాయని చెప్పారు.

వివిధ సంస్థలు విడుదల చేసిన నివేదికలు రైతుల మొత్తం ద్రవ్యోల్బణం-సర్దుబాటు ఆదాయం రెండింతలు లేదా చాలా రాష్ట్రాల్లో దాదాపు రెట్టింపు అయిందని స్పష్టంగా తెలియజేస్తున్నాయని మంత్రి వివరించారు. ప్రపంచంలో అత్యధిక వ్యవసాయోత్పత్తుల ఉత్పత్తిలో నేడు భారతదేశం మొదటి లేదా రెండవ స్థానంలో ఉందని, రికార్డు స్థాయిలో రూ. 3.75 లక్షల కోట్ల వ్యవసాయోత్పత్తుల ఎగుమతి జరిగిందని అన్నారు. కిసాన్ మాన్ ధన్ యోజన ద్వారా దేశవ్యాప్తంగా 23 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి నుంచి లక్ష కోట్ల రూపాయల కేటాయింపు జరిగింది అని శ్రీ పటేల్ చెప్పారు. డ్రోన్ టెక్నాలజీలో మోదీ ప్రభుత్వం జారీ చేసిన ఎస్ఓపీ వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు.

మూడు ఆర్థిక సంవత్సరాల్లో 2020-21, 2021-22 మరియు 2022-23లో రాష్ట్రాలు/ యూ టీ లు, ఎన్ ఐ సీ/ ఎన్ ఐ సీ ఎస్ ఐ కి రూ.46.86 కోట్లు ఆర్థిక సహాయం విడుదలయ్యాయి.

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి శ్రీమతి సాధ్వి నిరంజన్ జ్యోతి ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో బయోమెట్రిక్ ప్రమాణీకరణతో సాంకేతికతతో నడిచే ఒక దేశం ఒకే రేషన్ కార్డ్ (రాఔొఖీఅ) విధానం ద్వారా జాతీయస్థాయి లో లబ్ధిదారులందరూ ఆహార భద్రతా చట్టం, 2013 (ఔఖూం), ముఖ్యంగా వలస లబ్ధిదారులు, దేశంలోని ఏదైనా ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (వఖనీూ) సాంకేతిక పరిజ్ఞానం గల సరసమైన ధరల దుకాణం (ఈఖూ) నుండి వారి ప్రస్తుత రేషన్‌ను వారి నెలవారీ అర్హత కనుగుణంగా బయోమెట్రిక్ ప్రమాణీకరణతో కార్డ్ లేదా ఆధార్ నంబర్ ను ఉయోగించి ఆహార ధాన్యాలను భాగాలుగా లేదా పూర్తిగా తీసుకోవచ్చు. ఇంటి వద్దే వున్న వారి కుటుంబ సభ్యులు, మిగిలిన భాగం ఏదైనా ఉంటే, అదే రేషన్ కార్డ్‌లోని ఆహార ధాన్యాల భాగాన్ని కూడా తీసుకోవచ్చు.

రేషన్ కార్డుల దేశవ్యాప్త బదిలీ కోసం ఒక దేశం ఒకే రేషన్ కార్డ్ (రాఔొఖీఅ) ప్లాన్ ప్రజా పంపిణీ సమగ్ర నిర్వహణ వ్యవస్థ (ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) (ఎఓ-ఖఆూ) కేంద్ర ప్రభుత్వ పథకం కింద అమలు చేయబడింది, ఇది ఏప్రిల్ 2018లో మొత్తం రూ. 127.3 కోట్లు గా ఉండేది. ఈ పథకం 31 మార్చి 2023 వరకు పొడిగించబడింది. ఇప్పటివరకు, రూ. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో 2020-21 (రూ. 12.65 కోట్లు), 2021-22 (రూ. 23.76 కోట్లు) మరియు 2022-23 (రూ. 10.45 కోట్లు)లో రాష్ట్రాలు/యుటిలు, ఎన్ఐసి/ఎన్ఐసిఎస్ఐ మొదలైన వాటికి 46.86 కోట్లు విడుదలయ్యాయి.జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 (ఎన్ ఎఫ్ ఎస్ ఏ) లబ్ధిదారుల దేశవ్యాప్త బదిలీ కోసం ఒక దేశం ఒకే రేషన్ కార్డ్ ప్లాన్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా మొత్తం 36 రాష్ట్రాలు/ యూ టీ లలో ప్రారంభించబడింది, దేశ వ్యాప్తంగా ఎన్ ఎఫ్ ఎస్ ఏ విస్తరించింది. (సుమారు 80 కోట్ల ఎన్ ఎఫ్ ఎస్ ఏ) లబ్ధిదారులు). ప్రస్తుతం దేశంలో ప్రతి నెలా సగటున దాదాపు 3.5 కోట్ల బదిలీ లావాదేవీలు ఒక దేశం ఒకే రేషన్ కార్డ్ కింద జరుగుతున్నాయి. ఇప్పటివరకు, ఒక దేశం ఒకే రేషన్ కార్డ్ కింద మొత్తం 93.31 కోట్ల బదిలీ లావాదేవీలు నమోదు చేయబడ్డాయి.ఎన్ ఎఫ్ ఎస్ ఏ లబ్ధిదారులకు ఒక దేశం ఒకే రేషన్ కార్డ్ గురించి వివిధ రీతుల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహించబడింది. 167 ఎఫ్ ఎం మరియు 91 కమ్యూనిటీ రేడియో స్టేషన్‌లు, రైల్వే స్టేషన్‌లలో ఆడియో విజువల్ స్పాట్‌లు, బ్యానర్‌లు, అవుట్‌డోర్‌లో పోస్టర్‌లు మరియు సరసమైన ధరల దుకాణాలు వద్ద ప్రచారం , బస్సులపై ప్రచారం చేస్తోంది. అంతే కాకుండా రాష్ట్రాలు/ యూ టీ లు తమ స్వంత ప్రసార మాధ్యమాలు మార్గాలను ఇటువంటి ప్రచారాల కోసం ఉపయోగిస్తున్నాయి. 13 భాషల్లో అందుబాటులో ఉన్న "మేరా రేషన్" యాప్ లో ఇప్పటివరకు దాదాపు 20 లక్షల డౌన్‌లోడ్‌లు జరిగాయి.

15న భారత జల ప్రభావ శిఖరాగ్ర సదస్సు ప్రారంభించనున్న కేంద్ర జలశక్తి శాఖా మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:7వ భారత జల ప్రభావ శిఖరాగ్ర సదస్సును కేంద్ర జలశక్తి శాఖామంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో జలశక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ బిసవేశ్వర్ తుడు కూడా పాల్గొంటారు. 15-17 మధ్య న్యూ ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగే ఈ సదస్సును స్వచ్ఛ గంగ జాతీయ మిషన్, గంగా నదీ పరీవాహక యాజమాన్యం, అధ్యయనం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. భారతదేశంలో నదులు, జలాశయాల రక్షణకు అవసరమైన పర్యావరణ మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయటం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

"పెద్ద పరీవాహక ప్రాంతంలో చిన్న నదుల పునరుద్ధరణ, పరిరక్షణ" అనేది ఈ 7వ భారత జల ప్రభావ శిఖరాగ్ర సదస్సు లో చర్చించే ప్రధాన అంశం. ఇది ప్రజలు, విధానం, ప్రణాళిక, కార్యక్రమం, ప్రాజెక్ట్ అనే అంశాలను ఏకీకృతం చేయటం మీద దృష్టి పెడుతుంది. ఈ మూడు రోజుల సదస్సులో దేశ విదేశాలకు చెందిన నిపుణులు పెద్ద నదీ పరీవాహక ప్రాంతాల్లో దాదాపుగా అంతరించిపోతున్న చిన్న నదులను రక్షించటం మీద చర్చిస్తారు. అలా నదులు విడిపోవటానికి కారణాలు పరిశీలించి వాటిని ఏకం చేయటం మీద సదస్సు దృష్టిపెడుతుంది. గతంలో లాగే ఈ సదస్సులో భాగంగా ఆర్థిక అంశాల మీద జరిగే చర్చావేదికలో నదుల పునరుద్ధరణ ప్రాజెక్టులలో ఆసక్తి ఉన్న అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, మదుపుదారులు పాల్గొంటారు. ప్రపంచం నలుమూలలనుంచి వచ్చే డజన్ల కొద్దీ టెక్నాలజీ కంపెనీలు కూడా పాల్గొని భారత నదుల విషయంలో పనికొచ్చే తమ నూతన ఆవిష్కరణలను, ప్రత్యేక విధానాలను ప్రదర్శించుకుంటాయి.

ఐదు కీలక అంశాలైన ప్రజలు, విధానం, ప్రణాళిక, కార్యక్రమం, ప్రాజెక్ట్, వాటి ఏకీకరణ నదీ పరీవాహక ప్రాంత యాజమాన్యంలో కీలకమైన సవాలు. అందుకే ఈ 7వ సదస్సు దీనికి సంబంధించిన వ్యూహ రచన మీద ప్రధానంగా దృష్టిసారించబోతోంది. ప్లీనరీ సదస్సులు, బృందాల చర్చలు, అంతర్జాతీయ వేదికల ద్వారా అది సాధిస్తారు.

జల యాజమాన్యం మీద, జల సంరక్షణ మీద పనిచేసే వివిధ సంస్థల అధిపతులు ఈ మూడు రోజుల కార్యక్రమంలో పాల్గొంటారు. నదీ శాస్త్ర నిపుణులు, జల సంబంధ అంశాల పాలనాధికారులు తమ అనుభవాలను ఈ వేదిక మీద వాడుకోవటం మీద చర్చించారు. జలశక్తి మంత్రిత్వశాఖలో జలవనరుల విభాగం కార్యదర్శి, నదీ అభివృద్ధి, గంగా పునరుజ్జీవ విభాగాధిపతి శ్రీ పంకజ్ కుమార్. స్వచ్ఛ గంగ జాతీయ మిషన్ డైరెక్టర్ జనరల్ శ్రీ అశోక్ కుమార్, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల అదనపు కార్యదర్శి శ్రీ డి. తారా, నీతి ఆయోగ్ సలహాదారు శ్రీ అవినాశ్ మిశ్రా, గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రెటరీ రూపా మిశ్రా, ఎన్ఎంసీజీ టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ డీపీ మథూరియా కూడా ఈ సదస్సులో పాల్గొంటారు.

విదేశీ ప్రతినిధులలో యూరోపియన్ యూనియన్ కు చెందిన సెప్పో నుర్మి, జర్మనీ రాయబారి డాక్టర్ ఫిలిప్ ఆకర్మన్, స్లోవేనియా రాయబారి మాతేజా వోడెబ్ ఘోష కూడా ఈ సదస్సు చర్చల్లో పాల్గొంటారు. పర్యావరణ, సైన్స్ తదితర రంగాలలో చురుగ్గా ఉన్న వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫెడరేషన్, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వంటి సంస్థలు కూడా పాల్గొంటాయి.

6 వ శిఖరాగ్ర సదస్సులో మిగిలిఉన్న నదీ వనరులను అనేక అభివృద్ధి కార్యక్రమాలకోసం జాగ్రత్తగా వాడుకోవటం మీద చర్చించారు. 2015 లో ఐఐటీలు, ఐఐటీసీ, ఐఐటీ కాన్పూర్ సారథ్యంలో గంగా నాడీ పరీవాహక ప్రాంత యాజమాన్యం మీద అధ్యయనం జరిపిన బృందం 'సమర్థ గంగ' కు ఇచ్చిన నివేదికను చర్చించారు. సమర్థ గంగకు కీలక స్తంభాల్లాంటి అవిరళ గంగ, నిర్మల గంగ, అర్థ గంగ, జానా గంగ, జ్ఞాన గంగ అమలు గురించి సమగ్ర చర్చ జరిగింది.

భారత జల ప్రభావ 5 వ శిఖరాగ్ర సదస్సులో అర్థ గంగ మీద ఎక్కువగా దృష్టిపెట్టారు. దశాబ్దాల భారత ఉపఖండ సాంస్కృతిక చరిత్రకు అద్దం పట్టే పవిత్ర గంగానది పునరుద్ధరణ, పరిరక్షణ మీద కేంద్రీకరించటమే అర్థ గంగ నమూనాను సూచిస్తోంది. గంగానదీ పరీవాహక ప్రాంత ప్రజల మీద అర్థ గంగా ప్రభావం ఎంతగానో ఉంది. ఈ నమూనా వల్ల గంగానది ఉపనదుల పునరుజ్జీవంతో బాటు వాటి ప్రభావం ఉండే ప్రజల జీవితాలు కూడా మెరుగవుతాయి.

బీఆర్ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం : ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్, డిసెంబర్ 15:(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీలో సముచిత గౌరవం దక్కుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ నియోజకవర్గం గూడూరు మండలం లోని మర్రిమిట్టా గ్రామంలో బీజేపీ, కాంగ్రెస్, పార్టీలకు చెందిన వంద మంది నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. గ్రామస్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని వెల్లడించారు. కొత్త ,పాత తేడా లేకుండా అందర్నీ గుండెల్లో నిలుపుకుంటానని తెలిపారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పటిష్టతకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

3.7 లక్షల మంది పెన్షనర్లు.. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ఇచ్చారు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: ఫేస్ ఆథెంటిఫికేషన్ టెక్నాలజీ ద్వారా డిసెంబర్ 8వ తేదీ వరకు సుమారు 3.7 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్లను సమర్పించినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. రాజ్యసభలో ఆయన ఇవాళ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. లైఫ్ సర్టిఫికేట్ల సమర్పణ

బీజేపీలోకి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి?

హైదరాబాద్ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాజకీయ భవిష్యత్ కోసం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం బీజేపీ బాటపడుతున్నట్టు తెలుస్తోంది. తాజాగా ఢిల్లీలో ప్రధాని మోడీతో వెంకటరెడ్డి భేటి కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల రాహుల్ గాంధీ పాదయాత్రకు కూడా హాజరుకాని వెంకటరెడ్డి ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దను కలవడంతో ఆయన పార్టీ మారేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. రెండు రోజులుగా మోడీ అపాయింట్ మెంట్ కోసం ప్రయత్నిస్తున్న వెంకటరెడ్డికి రేపు ఉదయం 11 గంటలకు ప్రధాని మోడీ అపాయింట్ మెంట్ ఖరారైంది. నల్గొండ జిల్లా అభివృద్ధి కార్యక్రమాల కోసమే కలుస్తానని పైకి అన్నా కూడా ఎవరూ నమ్మడం లేదు. మూసీనది ఎంఎంటీఎస్ విస్తరణపై వినతిపత్రాలు ఇస్తారని అంటున్నా కూడా అందరికీ మోడీతో భేటిపై డౌట్ కొడుతోంది. తెలంగాణ కాంగ్రెస్ లో ప్రస్తుతం రేవంత్ రెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి మధ్య వైరం నడుస్తోంది. ఇద్దరికీ ఒకరంటే ఒకరికి పడడం లేదు. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయినప్పటి నుంచి వెంకటరెడ్డి వ్యతిరేకిస్తున్నారు. ఇటీవలే ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గేతో నిన్ననే భేటి అయ్యి ఫిర్యాదు చేసినా ఆయన పెద్దగా స్పందించలేదు. పార్టీ నుంచి సీనియర్లు వెళ్లిపోవడం.. పార్టీలో కొనసాగుతున్న నైరాశ్యం వివరించినా ఆయన పెద్దగా స్పందించలేదని సమాచారం. దీంతో మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ లో ఉన్న వెంకటరెడ్డి కీలక నిర్ణయం తీసుకోబోతున్నారనే చర్చ మొదలైంది. వచ్చే ఎన్నికల్లో నల్గొండ జిల్లా నుంచే పోటీచేస్తానని ప్రకటించిన వెంకటరెడ్డి ఏ పార్టీ నుంచి అన్నది చెప్పలేదు. సోదరుడు రాజగోపాల్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడంతో వెంకటరెడ్డి కూడా వెళ్లబోతున్నాని ఒక వర్గం ప్రచారం చేస్తోంది. ఎన్నికల సమయానికి బీజేపీలో చేరుతాడని టాక్ నడుస్తోంది. తమ్ముడు రాజగోపాల్ రెడ్డి బీజేపీలోకి వెళ్లాక అతడిని ఉప ఎన్నికల్లో గెలిపించడానికి అన్న కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేయని ప్రయత్నం లేదు. కానీ అన్న ప్రయత్నాలు ఫలించలేదు. తమ్ముడు మునుగోడులో గెలవలేదు. అయితే కాంగ్రెస్ ఎంపీ చిక్కుల్లో పడ్డారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేసినందుకుగాను కాంగ్రెస్ నోటీసులు ఇచ్చింది. రేపో మాపో సాగనంపేందుకు సన్నాహాలు చేస్తోంది.

అటల్ టన్నెల్ పేరు మార్చబోం.. మాజీ ప్రధానిని గౌరవిస్తాం: హిమాచల్ ప్రదేశ్ సీఎం

సిమ్లా. అటల్ టన్నెల్ పేరు మార్చబోం.. మాజీ ప్రధానిని గౌరవిస్తాం: హిమాచల్ ప్రదేశ్ సీఎం బీజేపీ మాదిరిగా సంస్థలు, ప్రాజెక్టుల పేర్లను తాము మార్చబోమని హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు తెలిపారు. రోహ్‌తంగ్ పాస్ కింద నిర్మించిన అటల్ టన్నెల్ పేరును తమ ప్రభుత్వం మార్చబోదని స్పష్టం చేశారు. అయితే అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మార్చుతామని ఆయన వెల్లడించారు. 2010 జూన్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఈ టన్నెల్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన సంగతిని గుర్తు చేశారు. అయితే 2020 అక్టోబర్‌లో అటల్ టన్నెల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించిన సందర్భంగా నాటి శిలాఫలకాన్ని బీజేపీ ప్రభుత్వం తొలగించిందని ఆరోపించారు.

ఈ నేపథ్యంలో అటల్ టన్నెల్ వద్ద కొత్తగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేస్తామని హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌విందర్ సింగ్ తెలిపారు. నాడు శంకుస్థాపన చేసిన సోనియా గాంధీ పేరును కొత్త శిలాఫలకంలో చేర్చుతామని వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ వాజ్‌పేయిని తాము గౌరవిస్తామని, అందుకే ఆయన పేరుతో ఉన్న టన్నెల్ పేరును తమ ప్రభుత్వం మార్చబోదని స్పష్టం చేశారు. కాగా, హిమాచల్ ప్రదేశ్‌కు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయింది. ఈ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో అటల్ టన్నెల్ పేరు మార్పుపై ఊహాగానాలు వెలువడ్డాయి.

పార్టీ పేరును మార్చినంత సులువుగా బీఆర్ఎస్ మనుగడ అసాధ్యమా?

న్యూ డిల్లీ డిసెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పార్టీ పేరును మార్చినంత సులువుగా బీఆర్ఎస్ విజయం సాధించడం కష్టమనే విషయం కేసీఆర్ కు తొలి రోజే అర్థమైందని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎందుకంటే దేశ రాజధాని ఢిల్లీలో బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పేరుతో జాతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దీని ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ నేతలతో పాటు కేసీఆర్ వచ్చారు. అయితే జాతీయ స్థాయిలో పేరున్న ఇతర పార్టీ నేతల్లో మాజీ ముఖ్యమంత్రులు అఖిలేష్ యాదవ్ (సమాజ్ వాదీ పార్టీ) కుమారస్వామి (జనతాదళ్ సెక్యులర్) మినహా మరెవరూ ఈ కార్యక్రమానికి హాజరుకాకపోవడం గమనార్హం. ఢిల్లీలోనే పరిపాలన సాగిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఒక్కరూ హాజరవ లేదు. ప్రధాని మోడీకి జాతీయ స్థాయిలో ఎదురునిలబడగల వ్యక్తినని తానేనని కేసీఆర్ చెప్పుకుంటున్నా దీన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఓవైపు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బీహార్ సీఎం నితీష్ కుమార్ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మహారాష్ట్ర మాజీ సీఎం శరద్ పవార్ ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం మాయావతి అఖిలేష్ యాదవ్ ఇలా ఎంతో మంది అన్ని సమీకరణాలు కలిసివస్తే ప్రధాని పదవిని చేపట్టాలని సిద్ధంగా ఉన్నారు. ఈ పార్టీలన్నీ టీఆర్ఎస్ కంటే పెద్దవి. ఎంపీ స్థానాలు కూడా తెలంగాణతో పోల్చితే ఈ రాష్ట్రాల్లోనే ఎక్కువ. ప్రస్తుతం లోక్ సభలో సైతం ఆయా పార్టీలకే ఎక్కువ మంది సభ్యులున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ వచ్చి తన నాయకత్వంలో అందరూ నడవండి అంటే ఒక్కరూ నడవడానికి సిద్ధంగా లేరని అంటున్నారు. ఇక జాతీయ మీడియా సైతం కేసీఆర్ బీఆర్ఎస్ ను లైట్ తీసుకుంది. ఏ ఆంగ్ల హిందీ పత్రికలోనూ న్యూస్ చానెల్స్ లోనూ బీఆర్ఎస్ కు మామూలు ప్రాధాన్యత కూడా లభించకపోవడం గమనార్హం. వాస్తవానికి జాతీయ మీడియాలో న్యూస్ 18 ఎన్డీటీవీ రిపబ్లిక్ తదితర అన్నీ బీజేపీ అనుకూలంగానే కొనసాగుతు ఓన్నాయి. పెద్ద పత్రికలదీ సైతం ఇదే బాట. ఈ నేపథ్యంలో కేసీఆర్ బీఆర్ఎస్ కు ఆదిలోనే హంసపాదు ఎదురైందని చెప్పుకుంటున్నారు. ఓవైపు పెద్దగా పేరున్న నేతలు బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి రాకపోవడం ఇంకోవైపు జాతీయ మీడియాలో కనీస ప్రాధాన్యత కూడా లేకపోవడంతో బీఆర్ఎస్ నేతలు లోలోన ఆందోళన చెందుతున్నట్టు తెలుస్తోంది. జాతీయ స్థాయిలో రాణించాలంటే మీడియా మద్దతు చాలా అవసరమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నట్టు చెబుతున్నారు. కాగా ఈ మధ్య కాలంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దేశమంతా తన ప్రభుత్వానికి సంబంధించిన ప్రకటనలను అన్ని పత్రికలు టీవీ చానెళ్లలో ఇచ్చినట్టే కే సీఆర్ సైతం తెలంగాణలో సంక్షేమ పథకాల గురించి ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చారు. జాతీయ మీడియాకు సంబంధించి ప్రధాన పత్రికలు ప్రధాన న్యూస్ చానెళ్లు అన్నింటికీ కోట్లాది రూపాయలు విలువ చేసే యాడ్స్ ఇచ్చారు. అయినా సరే ఆ జాతీయ పత్రికలు టీవీ చానెళ్లు కేసీ ఆర్ బీఆర్ఎస్ ను లైట్ తీసుకున్నాయి. కేవలం ఒక సాధారణ వార్తలానే బీఆర్ఎస్ కార్యాలయం ఏర్పాటును ప్రసారం చేశాయి.. ప్రచురించాయి. వాస్తవానికి మీడియా మద్దతు పార్టీకి ఎంత అవసరమో తెలియని వ్యక్తి కేసీఆర్ కాదు. అందుకోసమే ఇప్పటికే నార్త్ ఇండియాకు సంబంధించిన ఒక ప్రముఖ జర్నలిస్టును జాతీయ మీడియా వ్యవహారాలను పార్టీతో అనుసంధానం చేయడానికి పీఆర్వోగా నియమించారు. అయినా బీఆర్ఎస్ దేశ రాజధానిలో చేపట్టిన తొలి కార్యక్రమానికే సరైన మీడియా కవరేజ్ లేకుండా పోయిందని వార్తలు వచ్చాయి. జాతీయ రాజకీయాల్లో తనదైన పాత్రను పోషించాలని ఉవ్విళ్లూరుతున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్. ఇందుకోసం తన పార్టీ టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చారు.

సజావుగా కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

ఖమ్మం, డిసెంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో కొనసాగుతున్న సబ్- ఇన్స్‌పెక్టర్, కానిస్టేబుల్ పురుష అభ్యర్థుల దేహదారుఢ్య, సామర్థ్య పరీక్షలు ఏడవ రోజు ప్రశాంతంగా కొనసాగాయి. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పర్యవేక్షణలో గురువారం జరిగిన దేహధారుఢ్య పరీక్షలకు 1003 హాజరు కాగా తుది పరీక్షలకు 613 అర్హత సాధించారు. గురువారం మొత్తం 1238 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 1003 మంది హాజరైయ్యారు. అభ్యర్థుల అనారోగ్య కారణాలను చూపుతూ వైద్య ధ్రువీకరణపత్రాలు సమర్పించిన అభ్యర్థులను వైద్యుల పరిశీలన అనంతరం సదరు అభ్యర్థులకు రిక్రూట్మెంట్ బోర్డు ఇతర తేదీల్లో హాజరయ్యేందుకు అనుమతించారు. తొలుత అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, బయోమెట్రిక్, రిజిస్ట్రేషన్, రిస్ట్ బ్యాండ్ టాగింగ్, ఆర్ఎస్ఎస్ ఐడీ బిట్ జాకెట్లను ధరింపజేశారు. ముందుగా 1600 మీటర్ల పరుగులో అర్హత సాధించిన అభ్యర్థులకు ఎత్తు కొలతలు, లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగాల్లో పరీక్షలను నిర్వహించారు. ఉదయం ఎండ ప్రభావం వల్ల నిర్ణీత సమయంలో పరుగు పందెం పూర్తి చేయడం ఇబ్బంది గా వుంటుందనే అభిప్రాయంతో అభ్యర్థులు తెల్లవారుజామునే ఈవెంట్స్ లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే వచ్చి క్యూలైన్లో టోకెన్ తీసుకొని పరుగు పందెంలో పాల్గొని లక్ష్యం వైపు ముందడుగు వేస్తున్నారు.

IN THE COURT OF THE ON'BLE MACT-CUM-XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD.
MVOP NO. 68 OF 2018
Between:
R.Ramesh
...Petitioners
AND
Shaik Jahangir and others
...Respondents
N O T I C E
TO
Peddi Raju
S/o Peddi Ramulu,
Aged : Major,
Occ : Business,
a)HNo:8-3-229 338, Venkatgiri, Youslikguda,
Near Hanuman Temple,
Mahbubnagar,
Telangana - 509 104.
b)H.No:8-52, Pebbair,
Mahbubnagar,
Telangana – 509 104.
Please take notice that the above named Petitioners have filed a case for compensation under M.V. Act, and the same was posted on **22.12.2022,** at 10.30. A.M., for your appearance and counter if any. If you fail to appear on that the day either in person or through an Advocate, the matter will be decided on merits.
(BY ORDER OF THE COURT)
M/S. T.RAJU,
K.N.V.Ramani,
K.Adinarayana,
ADVOCATES,
Plot No.15,
Lakshmi Nagar Colony,
Secunderabad.

బాలల మేధో ప్రపంచం సైన్స్ ఫెయిర్

ఖమ్మం, డిసెంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): బాల శాస్త్రవేత్తలు సృష్టించిన మరో ప్రపంచం ఇన్‌స్పైర్ సైన్స్‌ఫెయిర్. సెయింట్ జోసఫ్ హై స్కూల్ వేదికగా జరుగుతున్న సైన్స్‌ఫెయిర్ రెండో రోజు బుధవారం అద్భుతంగా సాగింది. ఖమ్మం, మధిర డివిజన్ల నుంచి 583 ప్రాజెక్ట్‌లు ప్రదర్శనకు వచ్చాయి. ప్రాజెక్ట్‌లను వీక్షించేందుకు జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి సుమారు 10 వేల మంది విద్యార్థులు విచ్చేశారు. 15 కమిటీలు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించారు. జూనియర్ కళాశాల నుంచి వచ్చిన 15 మంది న్యాయ నిర్ణేతలు ప్రాజెక్ట్‌లను పరిశీలించారు.

ఇన్‌చార్జి డీఈవో సామినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో 15 కమిటీల కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సభ్యులు సైన్స్‌ఫెయిర్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా భోజన కమిటీ, క్రమశిక్షణ కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, న్యాయనిర్ణేతల కమిటీ, సాంస్కృతిక విభాగం, విద్యుత్, డాక్యుమెంటేషన్ కమిటీలు విశిష్ట సేవలందించాయి. విద్యార్థులు వేచి ఉండటానికి టెంట్లు, తాగునీటి సౌకర్యం కల్పించాయి. సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించాయి. న్యాయ నిర్ణేతల కమిటీ ఒక్కో ప్రాజెక్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది.

సైన్స్ ఫెయిర్ నిర్వహణపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాయి. ప్రదర్శనకు హాజరైన విద్యార్థులు, గైడ్ టీచర్లు, అతిథులకు కావాల్సిన వసతులను ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ కల్పించింది. మూడు రోజుల పాటు 2 వేల మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించింది. సూరపనేని శేషకుమార్ మెమోరియల్ ట్రస్ట్ రాత్రి భోజనం సమకూర్చింది. వసతులను ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొగ్గారపు రామచందర్‌రావు, గీతాంజలి అప్పారావు, శ్రీవిద్యానికేతన్ గొల్లపూడి రామ్‌ప్రసాద్, అభినవ్ రమణ, టైనిటాట్స్ భాస్కర్, విన్‌ఫీల్డ్ పోలవరపు శ్రీకాంత్, ఆర్వీఎన్ యాదవ్, కేరళ సంపత్, తెలంగాణ నారాయణ సందీప్ పర్యవేక్షించారు.

నిర్వాహకులు బుధవారం 'విజ్ఞానశాస్త్రం- సుస్థిరభివృద్ధి' అనే అంశంపై విద్యార్థులతో సెమినార్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానంలో నిలిచిన విద్యార్థులను బహుమతులకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బొల్లికొండ సైదులు, ఏఎంవో రవికుమార్, అర్బన్ ఎంఈవో ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ గురువారంతో ముగియనున్నది. ముగింపు సమావేశంలో అతిథులు ఉత్తమ ప్రాజెక్ట్‌లు ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తారని ఇన్‌చార్జి డీఈవో సత్యనారాయణ తెలిపారు.

మహీంద్రా విశ్వవిద్యాలయం ఒక రోజంతా శాస్త్రీయ గణితానికి అంకితం

హైదరాబాద్, డిసెంబర్ 15:మ్యాథ్ క్లబ్‌లో ఇన్‌కమింగ్ బ్యాచ్ కోసం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ శాస్త్రీయ గణితానికి సంబంధించిన వివిధ భావనలపై ఉత్సుకత మరియు అవగాహనను ప్రోత్సహించడానికి బహుళ సరదా కార్యకలాపాలను కలిగి ఉంది. నేడు త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న విద్యారంగంలో, విద్యాసంస్థలు నేర్చుకోవడం మరింత ఇంటెన్సివ్‌గా అందరినీ కలుపుకొని పోవడానికి ఒక వినూత్న విధానాన్ని తీసుకురావడం చాలా కీలకంగా మారింది. ఏకోలే సెంట్రల్ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ మహీంద్రా యూనివర్సిటీ హైదరాబాద్, టెక్నాలజీ డొమైన్‌కు అంకితమైన భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీడిసిప్లినరీ విద్యా సంస్థల్లో ఒకటి, మహీంద్రా విశ్వవిద్యాలయంలో చేరిన యువ గణిత అభిమానులందరికీ ఇటీవల ఓరియంటేషన్ కార్నివాల్‌ని నిర్వహించింది. గణితం మరియు విశ్లేషణ యొక్క ఈ కార్నివాల్‌ని ది మ్యాథ్ క్లబ్ నిర్వహించింది మరియు చరిత్రపై ఫోరియర్ ట్రాన్స్‌ఫార్మ్స్ మరియు ఫోరియర్ ఇంటెగ్రల్స్ వంటి గణిత శాస్త్రానికి సంబంధించిన కీలక అంశాలు మరియు వివిధ రకాల శాస్త్రీయ పురోగమనాలు, పై విలువను గణించే విశ్లేషణాత్మక పద్ధతులు వంటి అంతర్దృష్టిగల గేమ్‌లు మరియు సెషన్‌లను ప్రదర్శించారు. గణితానికి అంకితమైన రోజంతా పండుగ జీవిత-పరిమాణ చదరంగం, జీవిత పరిమాణం గుత్తాధిపత్యం, బ్లాక్ జాక్ మొదలైన చమత్కారమైన ఇంకా తెలివైన కార్యకలాపాలను కలిగి ఉంది. ఆచంణాత్మక జ్ఞానాన్ని పొందడం ద్వారా గణితానికి సంబంధించిన చిక్కుల చుట్టూ ఉత్సుకతను పెంపొందించడానికి మొత్తం చొరవ నిర్వహించబడింది మరియు అది కూడా మరింత వినోదాత్మకంగా ఇంకా తెలివైన పద్ధతిలో రూపొందించబడిందని సంస్థ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది

హంగామా ప్లే తాజా ఆంథాలజీ సీరిస్ - 'హస్రతేన్' మహిళల సమానత్వపు ధోరణి జి సిరీస్ లో

హైదరాబాద్, డిసెంబర్ 15: హంగామా డిజిటల్మీడియా వారి ప్రముఖ ఓటిటి ప్లాట్ఫార్మ్ అయిన హంగామాప్లే, తన తాజా హిందీ ఒరిజినల్ ఆంథాలజీ ? 'హస్రతేన్' ప్రారంభించింది. ఈ సీరీస్లో ప్రధాన పాత్రలలో ప్రముఖ నటీనటులు మోనాలీస, అదాఖాన్, కృష్ణముఖర్జీ, రవిభాటియా, విన్రాణా, శిల్పతులాన్కర్, సనాసయ్యద్, సిద్ధార్థ్‌శర్మ, ఆయుష్ఆనంద్, మరియుసాహిల్ఉప్పల్లుటించారు. శాకుంతలం టెలీఫిల్మ్స్వారు నిర్మించం. ఈ సీరీస్కుహేమంత్ప్రభు, నీలిమ బాజ్?పాయ్మ అనుషమని కి దర్శకత్వం వహించారు హస్రతే న్పితృస్వామ్య సమాజములో సమానత్వాన్ని కోరుకుంటున్న తమ కోరికలకు సంబంధించి క్షమార్పణ లేని చర్యలు తీసుకోబడే వివిధ వయసు వర్గాలకు చెందిన అయిదు మంది మహిళల కథనాలను చూపుతుంది. ఒక పురుషుడి కోరిక అతని హక్కుగా భావించబడుతుండగా, ఒక మహిళ తన ఆనందము మరియు ప్రేమ కొరకు ఆమె ఆకాంక్ష తక్కువగా చూడబడుతుంది. విమర్శించబడుతుంది. ఈ సంపుటి (ఆంథాలజీ) తమ కోరికలను నెరవేర్చు కొనేందుకు సమాజము యొక్క అసమాననియ మాలకారణంగా సమాజములో అన్నిఅసమానతలు

మరియు సవాళ్లను ఎదుర్కొనే అయిదు మందిచిన్న-పట్టణాలకు చెందిన మహిళల కథనాలను చూపుతుంది.. సిద్ధార్థ రాయ్, సీఈఓ, హంగామా డిజిటల్ మీడియా మాట్లాడుతూ , "హంగామాలో, మా ప్రేక్షకుల జీవితాలకు అర్థం మరియు విలువను చేర్చేకథనాలను చెప్పడం మాలక్ష్యము. హస్ర తేన్పురుషుల కోరికల ప్రాముఖ్యతను ప్రాధాన్యీకరించే ప్రేమ యొక్కసాధారణతకు దూరంగా మహిళల దృక్పథము నుండి మనకు కథనం వినిపిస్తుంది. ప్రతి కథ ప్రేక్షకుల పై ఒక చెరగని ముద్ర వేస్తుందని మేము ఆశిస్తున్నాము."భోజ్?పురి హిందీ టీవీషోలలో ప్రముఖ పాత్ర పోషణకు పేరుగాంచిన మోనాలీస మాట్లాడుతూ "నేను పూర్వి అనే ఒక వివాహిత పాత్ర పోషిస్తున్నాను. ఈ పాత్ర అత్యాచార బాధితురాలు ప్రేమ కోసం తహతహలాడుతూ ఉంటుంది కాని ఆమె భర్త నుండి ఆమెకు ప్రేమ లభించదు. ఆమె ప్రేమ అంటే ఏమిటో మరచిపోయిదాని కొరకు కలలుకంటున్న సంతోషము. ప్రేమ కోసం తన మార్గాన్నివెతుక్కోవాలని నిర్ణయించుకున్నఒకమహిళ. ఈ కథనము ప్రేక్షకులలో సాపేక్షత భావాన్నికలిగిస్తుంది. భౌతిక ప్రేమను అనుభవించుటకు భిన్నంగా చూపుతుంది. బుల్లితెరపై అద్భుతమైన పేరు ప్రఖ్యాతులను చవిచూసిన అదాఖాన్ అన్నారు,"హస్రతే ఎంతో మంది మహిళలు అనుభవిస్తున్న భావోద్వేగాలను చూపుతుంది. ఈ సమస్యలుప్రముఖ హిందీ టివిషోలో ముఖ్యమైన పాత్రతో పేరుగాంచిన కృష్ణ ముఖర్జీ అన్నారు, 'హస్రతేన్ ఒక ప్రత్యేకమైన మరియు అసాధారణ సమస్యను ఎదుర్కొంటున్నఅయిదు మంది మహిళల జీవితాల చుట్టూ తిరుగుతుంది. నా ఎపిసోడ్పేరు ఇజ్జత్. చాలా శక్తివంతంగా ఉంటుంది. నేను అంతే శక్తివంతమైన తనకు నచ్చిన విధంగా భౌతిక ప్రేమను అనుభవించాలని నిర్ణయించుకున్నజ్యోతిపాత్రను పోషిస్తున్నాను. ఈ షో సమాజానికి అద్దంపడుతుంది. ప్రతి కథనము ఒక శిక్షణ ప్రేక్షకుల మదిలో ప్రతిధ్వనించే ఒక కొత్త కోణముతో ఉంటుంది

భూగర్భ జల లభ్యతలో వనపర్తి జిల్లాకు మొదటి స్థానం : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, డిసెంబర్ 15:వనపర్తి జిల్లాలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని, రాష్ట్రంలోనే ఈ జిల్లా భూగర్భ జల లభ్యతలో మొదటిస్థానంలో నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి నిరంజన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయ రంగాల అభివృద్ధిలో వనపర్తి జిల్లా చాలా ముందంజలో ఉందని తెలిపారు. గత వానాకాలం సీజన్లలో వర్షపాతం అధికంగా నమోదైందని గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి లెఫ్ట్ కెనాల్ -2, 3 కింద 52 వేల ఎకరాల ఆయకట్టు సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నదని ఆయన వివరించారు. గోపాల్‌పేట, ఘనపూర్‌లలో 37 కిలో మీటర్ల మేర నీటి వనరులు వున్నట్లు నిరంజన్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ అడ్వైజర్ విజయ్ ప్రకాష్, చీఫ్ ఇంజనీర్లు(సీఈ) హమీద్ ఖాన్, రఘునాథ్ రావు, ఎస్ఈటీ సత్యశీల రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) మధుసూదన్, అధికారులు, నీటి పారుదల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులతో కలిసి పనిచేసి పంట దిగుబడి ఎక్కువ చేయడం లక్ష్యంగా కార్యక్రమం అమలు-డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:బయోటెక్నాలజీ శాఖ సమకూర్చిన నిధులతో ఉత్తమ శాస్త్రవేత్తలు, సంస్థలతో రైతులను అనుసంధానం చేసేందుకు దేశంలో 51 బయో టెక్ కిసాన్ కేంద్రాలను నెలకొల్పాలని నిర్ణయించామని కేంద్ర శాస్త్ర సాంకేతిక,భూ శాస్త్రం, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్లు,అణు శాస్త్రం,అంతరిక్ష శాఖ సహాయ (స్వతంత్ర బాధ్యత) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు తెలిపారు. వీటిలో 44 బయో టెక్ కిసాన్ కేంద్రాలు పనిచేయడం ప్రారంభించాయని అన్నారు. దేశంలో 15 వ్యవసాయ వాతావరణ మండలాల్లో ఉన్న 169 జిల్లాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో డాక్టర్ జితేంద్ర సింగ్ రైతుల-కేంద్రీకృత మిషన్ 'బయోటెక్-కృషి ఇన్నోవేషన్ సైన్స్ అప్లికేషన్ నెట్‌వర్క్' (బయోటెక్-కిసాన్)ను బయోటెక్నాలజీ శాఖ (డిబిటి) అమలు చేస్తున్నాదని తెలిపారు. ఈ కార్యక్రమం భారతీయ రైతులను ఉత్తమ శాస్త్రవేత్తలు మరియు సంస్థలతో అనుసంధానం చేస్తుంది.

సాంకేతిక అంశాల వినియోగం, ఉత్తమ వ్యవసాయ విధానాల అమలుతో సన్న, చిన్న మరియు సన్న కారు రైతులతో రైతులతో కలిసి పనిచేసి పంట దిగుబడి ఎక్కువ చేయడం లక్ష్యంగా కార్యక్రమం అమలు జరుగుతుంది అని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

స్థానిక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం, అందుబాటులో ఉన్న సాంకేతికతలు/పరిష్కార మార్గాలు గుర్తించడం, ప్రదర్శన మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం, శాస్త్రవేత్తలు-రైతుల మధ్య దృఢమైన సంబంధాలు కల్పించేందుకు ఒక వేదికను అభివృద్ధి చేయడం, రైతులకు శిక్షణ కార్యక్రమాలు అమలు చేయడం, రైతులతో కలిసి పనిచేసే అంశంలో శాస్త్రవేత్తలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, రేడియో/టీవీ మరియు సోషల్ మీడియా ద్వారా సమాచారాన్ని ప్రసారం చేయడం, ఎంపిక చేసిన రైతులకు ఫెలోషిప్ మరియు మహిళా రైతులకు ప్రత్యేక పరిష్కార-ఆధారిత థీమాటిక్ ఫెలోషిప్‌లు అందించడం ప్రధాన లక్ష్యంగా కార్యక్రమం అమలు జరుగుతుంది.

సాంకేతిక అంశాలను అమలు చేయడం రైతుల ఆదాయాన్ని ఎక్కువ చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో బయో ఆధారిత సంస్థల ఏర్పాటును ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా కార్యక్రమం అమలు జరుగుతుంది. పంట దిగుబడి ఎక్కువ చేయడం, ఆదాయ వనరులను పెంపొందించడం ద్వారా కార్యక్రమం కింద ఇప్పటికే నాలుగు లక్షల మంది రైతులకు ప్రత్యక్షంగా/పరోక్షంగా ప్రయోజనం కలిగింది. కార్యక్రమం ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 200 పారిశ్రామికవేత్తలు తమ కార్యకలాపాలు ప్రారంభించారు. కార్యక్రమం కింద ఇంతవరకు 9554.146 రూపాయల సహకారాన్ని అందించింది.

శాస్త్రవేత్తలు, రైతుల మధ్య అనుసంధానం సాధించేందుకు వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాలు/శాఖలు వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. 731 కృషి విజ్ఞాన కేంద్రాలకు (కేవీకె) వ్యవసాయ పరిశోధన,విద్య శాఖ (డేర్)/భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఆర్) సహకారం అందిస్తున్నాయి. మేరా గావ్ మేరా గౌరవ్ (ఓఉఓఉ), షెడ్